

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు



రేపటి నుంచి పుస్తక మహోత్సవం

- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రారంభం
- 35వ పుస్తక మహోత్సవంలో 290 స్టాల్స్ ఏర్పాటు
- ఈసారి ఇంగ్లీష్ ప్రచురణకర్తల సందడి.. వారికి 100 స్టాల్స్
- ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

విజయవాడలో పుస్తకాల పండుగకు సమయం ఆసన్నమైంది. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం నుంచి 35వ పుస్తక మహోత్సవం ప్రారంభం కాబోతోంది. 290 స్టాల్స్ పెట్టేందుకు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పుస్తకావిష్కరణలు, ప్రముఖ కవులు, రచయితల శత జయంతి సభలు, బాలసాహిత్య కార్యక్రమాలు 12వ తేదీ వరకు సందడిగా సాగనున్నాయి.

10లో



నూతన సంవత్సరం వేళ నగరంలోని ఓ స్వీట్ షాపులో వినియోగదారుల రద్దీ



మచిలీపట్నంలో బొకేల షాపు వద్ద సందడి

కొత్త హుషారు

నూతన సంవత్సరానికి కృష్ణాజిల్లా ఘన స్వాగతం పలికింది. బాణసంచా మెరుపులు, కేక్ కటింగ్‌ల మధ్య 2024కు వీడ్కోలు పలికి 2025ను ఆహ్వానించింది. మంగళవారం సాయంత్రం నుంచే సందడి వాతావరణం నెలకొంది. స్వీట్ షాపులు, బేకరీలు కిటకిటలాడాయి. పెనమలూరు మండలం కానూరు శివారున ఉన్న రిసార్ట్‌లో సినీ గాయని గీతామాధురి మధుర గీతాలతో కుర్రకారును ఉర్రూతలూగించింది.

-మచిలీపట్నం-ఆంధ్రజ్యోతి

చలో అస్సాం!

కొడాలి నాని ప్రధాన అనుచరుడు కాళీ అరెస్టు

- అస్సాంలో అదుపులోకి తీసుకున్న గుడివాడ పోలీసులు
- కేసుల భయంతో అస్సాం పరారైన కాళీ
- అక్కడ చేపల వ్యాపారం చేసుకుంటూ జీవనం
- పోలీసులు వస్తున్నారన్న సమాచారంతో మరోచోటుకు మకాం
- ఫోన్ సిగ్నల్స్ ట్రాక్ చేసి వెంటాడి పట్టుకున్న పోలీసులు
- గడ్డం గ్యాంగ్‌లో ప్రధాన పాత్రధారి ఇతనే
- ఐదేళ్లూ నాని అండతో రెచ్చిపోయిన కాళీ
- పలు కేసుల్లో ఏ1.. గన్నవరంలో హత్యాయత్నం కేసులో నిందితుడు



గడ్డం గ్యాంగ్ కాళీ(ఫైల్)

(విజయవాడ/గుడివాడ - ఆంధ్రజ్యోతి): అధికారం ఉందని ఐదేళ్ల పాటు చెలరేగిపోయిన మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, గడ్డం గ్యాంగ్‌లో కీలక పాత్రధారి, కృష్ణాజిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీని గుడివాడ పోలీసులు అరెస్టు చేశారు. గుడివాడ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీ కీలక సూత్రధారి. 2022 డిసెంబరు 25న రావి



మాజీ మంత్రి నానితో గడ్డం గ్యాంగ్ (ఫైల్)

వెంకటేశ్వరరావుపై కాళీ, అతని గ్యాంగ్ పెట్రోలు సంచులు, కర్రలు, రాడ్‌లతో హత్యాయత్నానికి పాల్పడ్డారు. రావి ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన 15మందిపై గుడివాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పట్లో వైసీపీ అధికారంలో ఉండటంతో ఈ కేసులో ఎలాంటి పురోగతి లేదు. 2024లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ కేసును పోలీసులు తిరగదోడారు. 13 మంది నిందితులను అరెస్టు చేశారు. ఇదే కేసులో ప్రధాన నిందితుడు కాళీ, మరో నిందితుడు కూచిపూడి శ్రీను అలియాస్ జిమ్ శ్రీను పరారీలో ఉన్నారు. మంగళవారం కాళీని అస్సాంలో అరెస్టు చేసినట్లు గుడివాడ వన్ టౌన్ పోలీసులు ప్రకటించారు. మరో నిందితుడు జిమ్‌శ్రీను అరెస్టు చేయాల్సి ఉంది.

లెక్కలేనన్ని అరాచకాలు

వైసీపీ హయాంలో గడ్డం గ్యాంగ్ ముసుగులో కాళీ అతని అనుచరులు ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారు. ఎన్నో కేసుల్లో కాళీ ఏ1గా ఉన్నాడు. గన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఇతనిపై హత్యాయత్నం కేసు నమోదైంది. వైసీపీ అధికారంలో ఉన్నంత వరకు కొడాలి నాని అండతో రెచ్చిపోయిన కాళీ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన వెంటనే గుడివాడ నుంచి అదృశ్యమైపోయాడు. చాలా కాలం పాటు పోలీసుల నిఘాకు కూడా అందకుండా తప్పించుకు తిరిగాడు. పోలీసులు నిరంతరాయంగా అతని అనుచరులపైన కుటుంబ సభ్యులపైన నిఘా ఉంచడంతో ఎట్టకేలకు అస్సాంలో ఉన్నట్లు గుర్తించారు. గుడివాడ నుంచి నేరుగా ఈశాన్య రాష్ట్రమైన అస్సాం వెళ్లిన కాళీ అక్కడ చేపల వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గుడివాడ నుంచి పోలీసు బృందాలు అస్సాం వస్తున్నాయని తెలుసుకున్న కాళీ తాను ఉంటున్న ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మకాం మార్చారు. అయితే ఓపిగ్గా వేచి ఉన్న పోలీసులు కాళీ వాడుతున్న ఫోన్లను ట్రాక్ చేసుకుంటూ అతను ఉన్న ప్రాంతాన్ని గుర్తించి మంగళవారం అదుపులోకి తీసుకున్నారు.

మాజీ మంత్రి కొడాలి నాని మెడకు ఉచ్చు

రావి వెంకటేశ్వరరావుపై హత్యాయత్నం మిగతా 8లో..

దుర్గగుడి ఇన్‌చార్జి ఈవోగా రామచంద్రమోహన్

విజయవాడ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా రామచంద్రమోహన్‌ను నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రస్తుత ఈవో కేఎస్ రామారావు పదవీకాలం మంగళవారంతో ముగిసింది. రామారావు రెవెన్యూ శాఖ నుంచి డిప్యూటేషన్‌పై ఇంద్రకీలాద్రికి వచ్చారు. ఇటీవల జరిగిన దసరాకు ఆయన డిప్యూటేషన్ సమయం అయిపోయింది. దీనితో ప్రభుత్వం ఒక నెల డిప్యూటేషన్ పొడిగించింది. మంగళవారంతో ఆయన పదవీకాలం పూర్తయ్యింది. కొత్త ఈవో వచ్చే వరకు కమిషనర్ కార్యాలయంలో అదనపు కమిషనర్‌గా ఉన్న రామచంద్రమోహన్ ఇన్‌చార్జి బాధ్యతలు చూస్తారు.

కదులుతున్న డొంక



పీడీఎస్ బియ్యం మాయం కేసులో ఏ-6గా పేర్ని నాని

- పోలీసుల అదుపులో ఉన్నాడంటూ ఉదయం నుంచి విస్తృత ప్రచారం
- హైకోర్టు ఉత్తర్వులతో పేర్ని నాని అరెస్ట్‌పై స్పష్టత ఇవ్వని పోలీసులు
- గోడౌన్ మేనేజర్ ఖాతా నుంచి పేర్ని కుటుంబసభ్యులు, మిల్లు యజమాని, లారీ డ్రైవర్‌కు నగదు బదిలీ
- రూ.24 లక్షల వరకు బదిలీ అయినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడి
- గోడౌన్ మేనేజర్ మానసతేజ అప్రూవర్‌గా మారతాడనే ప్రచారం

మాజీ మంత్రి పేర్ని నాని గోడౌన్ నుంచి పీడీఎస్ బియ్యం మాయం కేసులో డొంక కదులుతోంది. గతంలో ఈ కేసులో గోడౌన్ యజమాని పేర్ని జయసుధ, మేనేజర్ మానసతేజపై కేసు నమోదు కాగా, సోమవారం రాత్రి మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. సోమవారం అర్ధరాత్రి గోడౌన్ యజమాని పేర్ని నాని పేరును ఏ-6గా చేర్చారు. పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కేసు విచారణను ముమ్మరం చేశారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మాజీ మంత్రి పేర్ని నాని గోడౌన్ నుంచి పీడీఎస్ బియ్యం మాయం కేసులో ఏ-1గా ఉన్న గోడౌన్ యజమాని పేర్ని జయసుధకు జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సోమవారం అర్ధరాత్రి గోడౌన్ మేనేజర్ మానసతేజ, పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, పెడన మండలం నందిగామకు చెందిన మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, బంటుమిల్లి మండలం పెనుమల్లికి చెందిన లారీ డ్రైవర్ బోట్ల మంగారావును పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిని న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా రిమాండ్ విధించారు. ఈ కేసులో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేయగా, ఏ-1గా ఉన్న పేర్ని జయసుధకు ముందస్తు బెయిల్ మంజూరు కాగా, మిగిలిన మిగతా 8లో..

తగ్గిన నేరాలు

2024 నేరగణాంకాల నివేదిక విడుదల

-జిల్లా ఎస్పీ గంగాధరరావు

8లో

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మోపిదేవి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టడంతో ఒక వ్యక్తికి గాయాలైన సంఘటన మోపిదేవి వార్పు టోల్ గేట్ వద్ద మంగళవారం రాత్రి జరిగింది. భీమవరం నుంచి ఆటో వస్తుండగా, టోల్ గేట్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టడం జరిగింది. ఆటోలో ఇద్దరు వ్యక్తులు ఉండగా, డ్రైవర్ తీవ్ర గాయాలపాలయ్యాడు. ఆటోకు ముందు భాగం లారీలో ఇరుక్కుపోవటంతో అతన్ని బలవంతంగా బయటకు తీసి అంబులెన్స్‌లో అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నేరాలు బాగా తగ్గాయి

మచిలీపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : గత ఏడాదితో పోల్చిచూస్తే 2024లో జిల్లాలో నేరాల సంఖ్య తగ్గిందని ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు. 2024 సంవత్సర నేర గణాంకాల నివేదికను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. 2023లో మొత్తం 9813 కేసులు నమోదుకాగా, 2024లో పోలీసు వారు చేపట్టిన ముందస్తుచర్యలు, కమ్యూనిటీ పోలీసింగ్, గ్రామాల్లో పర్యటించి సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించడంతో 9719 కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా డేఅండ్ నైట్ బీట్ల సంఖ్య పెంచటమే కాక, నేరం జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రతి ప్రాంతంలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయటం, సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని నేరాల గురించి ముందస్తు సమాచార సేకరణ, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేరాలను నియంత్రించటం జరిగిందన్నారు.



విలేకరుల సమావశంలో మాట్లాడుతున్న ఎస్పీ గంగాధరరావు

కేసుల వివరాలు ఇలా

జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు 2023లో 4764నమోదుకాగా, 2024లో 5264నమోదైనట్లు ఎస్పీ గంగాధర్ తెలిపారు. శారీరక నేరాలు 2023లో 1113 నమోదుకాగా, 2024లో 1073 కేసులు. ఆస్తిసంబంధిత నేరాలు 2024 సంవత్సరంలో 657 కేసులు న మోదు కాగా 2024లో 713 కేసులునమోదైనట్లు తెలిపారు. మహిళలపై 2023లో 1097 కేసులు నమోదుకాగా 2024లో 980 కేసులు నమోదయ్యాయన్నారు. పోలీసు అధికారులు కాలేజీలు, విద్యాసంస్థల్లో విస్తృతంగా పర్యటించి చట్టాలపై అవగాహన కల్పించడం, శక్తిటీం ఏర్పాటు చేయటం, డయల్ 100/112 హెల్ప్‌లైన్ నెంబర్లపై అవగాహన కల్పించటంతోపాటు ప్రతి విద్యాసంస్థలపై పూర్తి నిఘాను ఏర్పాటుచేశామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసులు 2023లలో 71 కేసులు కాగా 2024లో 73 కేసులు నమోదయ్యాయన్నారు. సైబర్‌నేరాలు 2023లో 73 కేసులు నమోదుకాగా 2024లలో 100 కేసులు నమోదైనట్లు తెలిపారు.. లోన్ యాప్స్ పై ప్రత్యేక దృష్టిసారించి ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేసి అనేకమంది జాతీయ, అంతర్జాతీయ నేరస్తులను చట్టం ముందు నిలబెట్టడం జరిగిందన్నారు. ఆలాగే ఆన్‌లైన్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. 2023లో 277 ఛీటింగ్ కేసులు నమోదు కాగా 2024లో 249 కేసులు నమోదయ్యాయనీ, మాదక ద్రవ్యాలకు సంబంధించి 2023లో 84 కేసులు నమోదు చేసి 562 మంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 659.81కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. 2024లలలో 25 కేసులకు సంబంధించి 124 మందిని అదుపులోకి తీసుకుని 426.19 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పాతనేరస్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయటం, గంజాయి విక్రయాలను, వినియోగాన్ని, రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గంజాయి నివారణకు కృషిచేయటం వలన గంజాయి కేసులు తగ్గేందుకు కారణమన్నారు. 2024లో 768 రహదారి ప్రమాదాలు జరగ్గా 336 మంది మరణించగా, 772 మంది క్షతగాత్రులైనట్లు వివరించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్నప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బ్లింకర్స్, రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు, బారిగేడ్స్‌లను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. 2024లో 448 డంకన్ డ్రైవ్ కేసులు నమోదుచేసి రూ. 31,19,500 లను జరిమానాగా వసూలు చేశామన్నారు. ఎంవీ యాక్టు కేసులు 97,731 చలానాలకు సంబంధించి రూ.3,35,86,465 జరిమానా వసూలు చేయటం జరిగిందన్నారు. 2024లో మొత్తం నాలుగు సార్లు లోక్ అదాలత్‌లు నిర్వహించగా జిల్లా పోలీసు శాఖ తరపున 11014 కేసులు రాజీ చేయటం జరిగిందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాజిల్లా వరుసగా మూడు సార్లు మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు.

సీసీ కెమెరా నిఘా

నేరాల నియంత్రణకు, ప్రజారక్షణ కోసం ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటుచేయటమే కాకుండా, స్థానికంగా ఉన్న వ్యాపార యజమానులతో మాట్లాడి కెమెరాలు అమర్చుకునేలా వారిని అవగాహన పరుస్తూ సీసీ కెమెరాలు అమర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీసీటీవీ కెమేరాల ద్వారా 2023లో 49 కేసులు ఛేదించగా, 2024లో 113 కేసులు ఛేదించినట్లు చెప్పారు.

ప్రజలకు చేరువగా నూతన ఆవిష్కరణలు

పోగొట్టుకున్న మొబైల్స్‌ను బాధితులకు అందచేయాలనే ఉద్దేశ్యంతో మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటుచేసి 390 మొబైల్స్‌ను బాధితులకు అందచేసినట్లు ఎస్పీ తెలిపారు. మహిళల భద్రతకు, భరోసాగా 40మంది సభ్యులతో శక్తి టీమ్‌లను ఏర్పాటుచేసి విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పోలీసుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి విరామం కల్పించటానికి స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేశామన్నారు. రహదారి ప్రమాదాల నేపథ్యంలో హెల్మెట్ ఆవశ్యకతను ప్రజలకు తెలియచేయటంతో పాటు, ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించామన్నారు.

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి మాస్టర్ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు కోపరేటివ్ సొసైటీ సభ్యుడు లోన్ తీసుకుని మరణిస్తే లోన్ అమౌంట్‌ను పూర్తిగా రద్దుచేసి ఇన్సూరెన్స్ అమౌంట్‌ను కుటుంబానికి అందించి వారి కుటుంబానికి అండగా పోలీసుశాఖ ఉందనే భరోసాని ఇస్తున్నట్లు తెలిపారు.

మరణించిన హోంగార్డు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ నియామక పత్రాలు అందించి వారి కుటుంబంలో వెలుగులు నింపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ వీవీ నాయుడు, ఏఆర్ ఏఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఛేదించిన కేసులు ఇవే

పలు కేసులను 2024లో చాకచక్యంగా ఛేదించినట్లు ఎస్పీ గంగాధరరావు తెలిపారు. కంకిపాడు, బందరు తాలూకా, పమిడిముక్కల పోలీస్‌స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన అంతర్‌జిల్లా నేరస్థులను అదుపులోకి తీసుకుని వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చల్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో హత్య కేసును ఛేదించామనీ, ఉయ్యూరు రూరల్‌స్టేషన్ పరిధిలో మహిళ మెడలో బంగారు చైన్ లాక్కెళ్లిన ఘటనను 48 గంటల్లో ఛేదించామనీ, తోట్లవల్లూరు పీఎస్ పరిధిలో సీసీ కెమేరాల ద్వారా చోరీ కేసు ఛేదించటం, వీరవల్లి పీఎస్ పరిధిలో చోరీకేసును, బంటుమిల్లి పీఎస్ పరిధిలో కరెంటు మో టార్ల చోరీ, ఆర్‌పేట పీఎస్ పరిధిలో బ్యాంకులావాదేవీలకు సంబంధించిన పాత నేరస్థుడిని, గన్నవరం పీఎస్ పరిధిలో చోరీలకు పాల్పడున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుంచి పారిపోయిన మైనర్ పిల్లలను సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చామన్నారు. మచిలీపట్నం పీఎస్ పరిధిలో ముగ్గురు చిన్నారులను ఆరు గంటల వ్యవధిలో, ఇనకుదురు పీఎస్ పరిధిలో ముగ్గురు బాలికలను 12గంటల వ్యవధిలో గుర్తించి సురక్షితంగా ఇంటికి చేర్చామన్నారు. సీసీ కెమెరాలు, సామాజిక మాధ్యమాలు, కాల్‌డేటా విశ్లేషణ ద్వారా ఈ కేసులను సులభంగా పరిష్కరించినట్లు తెలిపారు. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో ఐదు రోజుల పసికందును అపహ రించగా, సీసీ కెమేరాల ఆధారంగా కేవలం మూ డు గంటల్లో గుర్తించినట్లు తెలిపారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాల ఘటనలలో 112కు వచ్చిన కాల్ ఆధారంగా తక్షణమే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ ప్రారంభించారనీ, ప్రజాప్రతినిధులతోకలిసి విద్యార్థులకు తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిదర్యాప్తును ముమ్మరం చేసి ఛేదించినట్లు తెలిపారు.

కదులుతున్న డొంక

(7వ పేజీ తరువాయి)

నలుగురు రిమాండ్‌లో ఉన్నారు. ఏ-6గా ఉన్న పేర్ని నానిని వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.మాజీ మంత్రి పేర్ని నానికి చెందిన గోడౌన్‌ల మేనేజర్ మానసతేజ పోలీసుల విచారణలో వెల్లడించిన వివరాల ఆధారంగా పీడీఎస్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని పేరును ఏ-6గా సోమవారం అర్ధరాత్రి పోలీసులు నమోదు చేశారు. మంగళవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో పోలీస్ బృందాలు పేర్ని నాని ఇంటి వద్దకు వెళ్లాయి. అప్పటికే ఆయన ఇంటి వద్ద లేకపోవడ పోవడంతో తెల్లవారే వరకు మచిలీపట్నంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు పేర్ని నాని కోసం గాలింపు చేపట్టారు. అయినా పేర్ని ఆచూకీని పోలీసులు కనిపెట్టలేక పోయారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి పెనమలూరులో పేర్ని నానిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే ప్రచారం జరిగింది. అక్కడి నుంచి ఉంగుటూరు, వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించినట్లు, మీడియా, సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేశాయి. అయితే పీడీఎస్ బియ్యం మాయం కేసులో ఏ-6గా పేర్ని నాని పేరును చేర్చడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారని, హైకోర్టు నిర్ణయాన్ని బట్టి తదుపరి చర్యలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలిపారు. పేర్ని నానిని అదుపులోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. పేర్ని నానిని పీడీఎస్ బియ్యం మాయం కేసులో వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు వెలువడ్డాయని, ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు చెబుతున్నారు. గోడౌన్ మేనేజర్ మానసతేజను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించిన సమయంలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడైనట్లు తెలిసింది. మానసతేజ తన యజమాని పేర్ని నాని చెప్పినట్లుగానే నగదు తన ఖాతాలో జమ చేయించుకొని, ఇతరుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు పోలీసులు చెబుతున్నారు.

మానసతేజ, మిల్లు యజమాని, లారీ డ్రైవర్ మధ్య నగదు లావాదేవీలు రూ.24 లక్షల వరకు జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు. ఇంకా విచారణ జరుగుతోందని, మరి కొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. మానసతేజ అప్రూవర్‌గా మారే అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది.



:కోడూరులో బాధితునికి నగదు అందజేస్తున్న విక్కుర్తి శ్రీనివాసరావు

అగ్ని ప్రమాద బాధితులకు విక్కుర్తి ఆర్థిక చేయూత

కోడూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో అగ్ని ప్రమాదాల కారణంగా నిరాశ్రయులైన ఇరువురు కుటుంబాలకు ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసరావు ఆర్థిక చేయూతనందించారు. నక్కవానిదారి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి నిరాశ్రయులైన అప్పికట్ల సుబ్బారావు కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10 వేలు నగదు, నిత్యావసర సరుకులు, 25 కేజీల బియ్యం అందించారు. కోడూరు గ్రామంలో ఆకురాతి సాంబయ్య పూరిల్లు గతంలో దగ్ధం కాగా, సాంబయ్యను పరామర్శించి, నిత్యావసర సరుకులు 25 కేజీల బియ్యం, నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బడే వీరబాబు, పెద్ది భాస్కరరావు, పరిశె నాగమల్లేశ్వరరావు, గాంధీ, బడే వెంకట స్వామి, నాగం బాపయ్య, విక్కుర్తి రాంబాబు, విక్కుర్తి రామకృష్ణ, బర్మా శ్రీను, రేపల్లె ప్రతాప్, పులిగడ్డ చంద్ర, భూపతి నాంచారయ్య, శనివారపు శ్రీరామ్ కృష్ణ, శనివారపు నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : యువకెరటాలు కార్యక్రమం సందర్భంగా మంగళవారం నోబుల్ కళాశాల, ఆదిత్య డిగ్రీ, ఎస్ఎస్ఆర్ కళాశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. క్విజ్, వక్తృత్వం, సంగీతం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మెప్మా పీడీ సాయిబాబు, ప్రైవేట్ పాఠశాలల సంఘ నాయకుడు కొమరగిరి చంద్రశేఖర్, వి. సుందరరామంలతో పాటు సంగీత విద్వాంసులు సింగరాజు కళ్యాణి, వడ్లమన్నాటి గణేష్, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కొత్తగుండు రమేష్ తదితరులు పర్యవేక్షించారు. వేల సంఖ్యలో విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడం విశేషం.

చలో అస్సాం!

(7వ పేజీ తరువాయి)

కేసులో కొడాలి నాని కూడా అరెస్ట్ అయ్యే అవకాశముందని సమాచారం. గతంలో అరెస్టయిన 13 మంది నిందితులను గుడివాడ వన్‌టౌన్ పోలీసులు కస్టడీకి తీసుకుని రెండు రోజులపాటు విచారించారు. ఆ సమయంలో వారు కొడాలి నాని ఆదేశాల మేరకే తాము దాడులకు పాల్పడ్డామని వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాళీ నుంచి కూడా వీలైనంత సమాచారాన్ని సేకరించి నానిపైన కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

ఐదేళ్లు చెలరేగిపోయిన గడ్డం గ్యాంగ్

గుడివాడలో గడ్డం గ్యాంగ్ ముసుగులో కొడాలి నాని అనుచరులు చేసిన ఆగడాలు అన్నీ ఇన్నీ కావు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రాక ముందే ఇక్కడ నాని అనుచరులు టీడీపీ శ్రేణులపై దాడులకు తెగబడటం మొదలుపెట్టారు. 2019 మే 24వ తేదీన ఎన్నికల కౌంటింగ్ రోజున బందరులోని కౌంటింగ్ సెంటర్ నుంచి తిరిగి వస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కారుపై కొడాలి నాని అనుచరులు దాడి చేశారు. ఆ తర్వాత యలవర్తి శ్రీనివాసరావుకు చెందిన హోటల్‌పై దాడి చేసి నాని అనుచరులు విధ్వంసం సృష్టించారు.

- 2022లో శాంతియుతంగా సాగుతున్న అమరావతి పాదయాత్రలోకి చొరబడిన కాళీ, అతని అనుచరులు పాదయాత్రలో ఉన్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు అక్కడే ఉన్నా కనీసం వారిని నిలువరించే ప్రయత్నం చేయలేదు.
- కొడాలి నాని ఆధ్వర్యంలో 2022 సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కేసినో వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ నియమించిన నిజనిర్ధారణ కమిటీపై ఏకంగా కొడాలి నాని ముఖ్య అనుచరులు దుక్కిపాటి శశిభూషణ్, మెరుగుమాల కాళీ స్వయంగా దాడికి పాల్పడ్డారు.
- 2022 డిసెంబరు 25న రావి వెంకటేశ్వరరావు హత్యకు కాళీ తన అనుచరులు ప్రయత్నించారు. పెట్రోలు సంచులతోపాటు రాడ్డులు, కర్రలతో దాడికి తెగబడ్డారు. అడ్డువచ్చిన పోలీసులపైన, ఈ తంతును చిత్రీకరిస్తున్న పాత్రికేయులపైన కూడా దాడి చేశారు. వీరిని నిలువరించాల్సిన పోలీసులు తిరిగి టీడీపీ శ్రేణులపై లాఠీలు ఝుళిపించారు. అప్పట్లో వన్‌టౌన్ సీఐగా ఉన్న గోవిందరాజులు స్వయంగా లాఠీ చార్జికి పాల్పడటం వివాదాస్పదమైంది.
- 2024 జనవరి 18న స్థానిక బైపాస్ రోడ్డులోని టీడీపీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ స్టేడియానికి బయలుదేరిన నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. టీడీపీ వాహన శ్రేణికి అడ్డుగా పోలీసులు పెట్టిన బారికేడ్లను టీడీపీ శ్రేణులు తోసివేశారు. దీంతో అసహనానికి గురైన అప్పటి వన్‌టౌన్ సీఐ ఇంద్ర శ్రీనివాసరావు టీడీపీ కార్యకర్తలపై లాఠీలతో విరుచుకుపడ్డారు.
- ఒంగోలుకు చెందిన సొంత పార్టీ నాయకుడు సుబ్బారావు గుప్తా అప్పటి సీఎం జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడారన్న కారణంగా అతనిపై గడ్డం గ్యాంగ్ దాడికి తెగబడింది.

ప్రభుత్వాధికారులనూ వదల్లేదు...

- ఎమ్మెల్యే కొడాలి నాని క్యాంపు కార్యాలయంలో అప్పటి తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావుపై కాళీ అతని అనుచరులు దాడి చేశారు. తన సమక్షంలోనే దాడి జరిగినా ఎమ్మెల్యే నాని కనీసం స్పందించలేదు.
- మట్టి అక్రమ తోలకాలను అడ్డుకున్నాడనే నెపంతో అప్పటి ఆర్ఐ అరవింద్‌పై కాళీ అతని అనుచరులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు మాత్రం ఆర్ఐపైనే తిరిగి కేసు నమోదు చేయడం విశేషం.ఈ దాడులన్నింటిలోనూ ప్రధాన పాత్రధారి కాళీ, అతని అనుచరులే.

గన్నవరంలో కాళీపై హత్యాయత్నం కేసు

కృష్ణాజిల్లాలోనే ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థలుగా పేరొందిన వేమూరి కోదండ రామయ్య, వేములపల్లి నాగభూషణం(వీకేఆర్ - వీఎన్‌బీ) ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్‌ను తన పరం చేసుకునేందుకు వైసీపీ హయాంలో అప్పటి మంత్రి కొడాలి నాని, ఆయన అనుచరగణం ఏకంగా ఆ సంస్థల ప్రెసిడెంట్‌నే హత్య చేసేందుకు పథకం వేశారు. సుమారు రూ.300 కోట్ల విలువైన ఆస్తులను తమ ఖాతాలో వేసుకునేందుకు మంత్రి పావులు కదిపారు. తమకు అడ్డుగా ఉన్న ఈ విద్యాసంస్థల ప్రెసిడెంట్ మోపర్తి కాశీ వెంకటేశ్వరరావుపై మంత్రి అనుచరులు గన్నవరం వద్ద దాడికి దిగి హత్య చేసేందుకు ప్రయత్నించారు. హైదరాబాద్‌లో ఉండే కాశీ వెంకటేశ్వరరావు 2022 మార్చి 9న గుడివాడ వచ్చారు. అదే రోజు రాత్రి ఆయన హైదరాబాద్ తిరుగు ప్రయాణమయ్యారు. గన్నవరం సమీపంలో ఐదుగురు వ్యక్తులు బైక్‌పై వచ్చి కాశీ వెంకటేశ్వరరావుపై దాడి చేసి, ఆయన్ను చంపేందుకు ప్రయత్నించారు. ఈ దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై కాశీ వెంకటేశ్వరరావు గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దాడిలో కాళీ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. కాళీతోపాటు అతనికి వరుసకు సోదరుడయ్యే రాజేశ్, శ్రీనివాసు కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు.











2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025

ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజన పథకం

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ విద్యార్థులకు జనవరిలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నామని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృత్తికా శుక్లా అన్నారు. మచిలీపట్నం లేడీయాంప్టిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని కృత్తికా శుక్లాతో పాటు సమగ్ర శిక్ష ప్రాజెక్టు స్టేట్ డైరెక్టర్ బి. శ్రీనివాస రావు, ఆర్జేడీ ఐ. శారద, డైరెక్టర్ డాక్టర్ కె.వి. శ్రీనివాసులురెడ్డి, మనబడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జేడీ మొవ్వ రామలింగం, స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రబాబు, డీఈవో రామారావు, జిల్లా సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ రాములు నాయక్, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాల్మన్ రాజు సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. సైన్స్ ల్యాబ్‌లు, ఆర్‌వో ప్లాంట్లను పరిశీలించి పని తీరుపై అధికారులతో మాట్లాడారు. కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టేందుకు కావలసిన వివరాలను ఇంజనీర్లను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. ప్రిన్సిపాల్ సుందరలక్ష్మి, లెక్చరర్లు, విద్యార్థులతో ముఖాముఖి చర్చ జరిపారు. ఆడియో, వీడియో ఎడ్యుకేషన్ అమలుపై సమీక్షించారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూ రంగా ఉండాలన్నారు. పాఠ్యాంశాలపై పట్టు సాధించాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు కావలసిన పరికరాలను అందుబాటు లో ఉంచాలన్నారు. కళాశాల భవనాలపై ఆరా తీశారు. విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్తల కృషి అభినందనీయం

ఘంటసాల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగ అభివృద్ధిలో శాస్త్రవేత్తల కృషి అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. ఘంటసాలలో ఉన్న కృషీ విజ్ఞాన కేంద్రంలో మం గళవారం మినుము పంటలు సమగ్రయా జమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్‌తోపా టు మరి ఎంతో మంది శాస్త్రవేత్తలు వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలు అందించారన్నారు. రైతాంగ సమస్యల పట్ల పోరాడిన గ్రామం ఘంటసాల అని, ఈ గ్రామంలో కేవీకే ఏర్పడటం ఈ ప్రాంత రైతాంగానికి అదృష్టమన్నారు. శాస్త్రవేత్తలు నూతన వంగడాలను రూపొందించి రైతులకు అందించటంతోపాటు రైతులకు సలహాలు, సూచనలు అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మినుము పంట ప్రస్తుతం రైతాంగానికి లాభదాయకమైన పండుగ మారిందన్నారు. మినుము పంటపై క్షేత్ర పర్యటన జరిపి రైతులకు సలహాలు, సూచనలు అందించాలని శాస్త్రవేత్తలకు సూచించారు. కేవీకే ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.సుధారాణి మాట్లాడుతూ మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, సర్టిఫైడ్ డ్రోన్‌తోనే పంటలపై పిచికారి చేయించాలన్నారు. పొగాకు లద్దె పురుగు తీవ్రత అధికంగా ఉందని, నివారణకు వేప సంబంధిత మందులను పిచికారి చేయాలని సూచించారు. సీనియర్ శాస్త్రవేత్త సత్యప్రియ లలిత, శాస్త్రవేత్త మంజువాణి, ఏవో కె.మురళీకృష్ణ, సర్పంచ్ బాణావత్ వెంకటేశ్వరమ్మ, టీడీపీ నేతలు తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, బండి పరాత్పరరావు, రైతులు, పాల్గొన్నారు.

అక్రమాలు చేసిన వారికి శిక్ష తప్పదు

- తప్పించుకునేందుకు పేర్ని చేస్తున్న ప్రయత్నం వృథా
- విలేకరుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రజల బియ్యం అక్రమంగా గిడ్డంగి నుంచి తరలించిన పేర్ని నాని, ఆయన అనుయాయులకు శిక్ష తప్పదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పేర్ని జయసుధకు బెయిల్ వచ్చిందని వైసీపీ నాయకులు సంబరపడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ స్కామ్‌లో నిందితు డు, గిడ్డంగి మేనేజర్ మానసతేజ, మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగారావులతో పాటు పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారన్నారు. చట్టరీత్యా అక్రమంగా బి య్యాన్ని దొంగిలించిన పేర్ని నానికి శిక్ష తప్పదన్నారు. 378 మెట్రిక్ టన్నుల బియ్యం గల్లంతయిందని, రూ. 3 కోట్ల 37 లక్షల జరిమానా చెల్లించాల్సి వచ్చిందన్నారు. పరోక్షంగా తప్పు ఒప్పుకున్న పేర్ని నాని బియ్యాన్ని అక్రమంగా గిడ్డంగి నుంచి అమ్మేసి తనకేమీ తెలియనట్టు నటిస్తున్నారన్నారు.



చేనేత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హేమసుందరరావు, మోదుమూడి రామారావు

నేతన్నలను ఆదుకోవాలి

పెడన, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎన్ని ప్రభుత్వాలు మారినా నేతన్నల తలరాతలు మాత్రం మారడం లేదని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టా హేమసుందరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్వోదయ సొసైటీలో సంఘ జిల్లా శాఖ నాయకులతో కలసి సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మోదుమూడి రామారావు మంగళవారం ఆవిష్కరించారు. హేమసుందరరావు మాట్లాడుతూ, చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం ఆ పరిశ్రమపై ఆధారపడ్డ కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మోదుమూడి రామారావు మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ చేనేత కార్మిక సంఘం అలుపెరుగని పోరాటాలు చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా చేనేత రంగాన్ని ఆదుకోవాలని రామారావు డిమాండ్ చేశారు. ఏపీ చేనేత కార్మిక సంఘ నాయకులు కోదాటి నారాయణరావు, బూసం బాలసుబ్రహ్మణ్యం, పేరిశెట్టి ఉమాకాంతం, కుర్మా విఘ్నేశ్వరరావు, పింజల రవీంద్ర, పడవల సూరిబాబు పాల్గొన్నారు.

ఏఎన్ఎంను వేధించిన నిందితుడిపై కేసు

గూడూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మహిళా ఏఎన్ఎంను వేధించిన బూసి వెంకట్‌పై సోమవారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పఠాన్‌పేట సబ్‌సెంటర్‌లో పని చేస్తున్న మహిళా ఏఎన్ఎంకు మచిలీపట్నం రాజుపేటకు చెందిన బూసి వెంకట్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. వెంకట్ సబ్‌సెంటర్‌కు వచ్చి ఆమెను వేధించసాగాడు. దాంతో ఆమె తల్లిదండ్రులకు ఫోన్‌చేయగా వారు పఠాన్‌పేటకు వచ్చారు. రెచ్చిపోయిన వెంకట్ వారిపై అసభ్యంగా ప్రవర్తించి దాడి చేశాడు. సబ్‌సెంటర్‌లోని పరికరాలను ధ్వంసం చేశాడు. ఈ మేరకు ఏఎన్ఎం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గూడూరు ఎస్సై కె.ఎన్.వి. సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





















నూతన సంవత్సర శుభాకాంక్షలు... 2025


దొంగనోట్ల నిందితులను చూపిస్తున్న డీఎస్పీ అబ్దుల్ సుభాన్, చిలకలపూడి సీఐ నబీ

పోతేపల్లిలో దొంగనోట్ల ముద్రణ

● ముగ్గురు నిందితుల అరెస్టు

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : దొంగనోట్లను ముద్రించే ముగ్గురు నిందితులను మంగళవారం చిలకలపూడి సీఐ నబీ బృందం అరెస్టు చేసింది. నిందితులు పోతేపల్లి స్థావరంగా చేసుకుని రూ. 500, 200 నోట్లు ముద్రిస్తున్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. డీఎస్పీ అబ్దుల్ సుబాన్ విలేకరులకు నిందితులను, దొంగనోట్లను చూపించారు. వివరాలను వెల్లడించారు. డిసెంబరు 12న బస్టాండ్ వద్ద ఎస్ఆర్‌డీ వైన్స్ షాపు వద్ద దొంగ నోట్లు చలామణి చేస్తున్న కన్నెగంటి మోహన్ అనే వ్యక్తిపై వైన్‌షాపు క్యాషియర్ ఫిర్యా దు చేశారు. చిలకలపూడి పోలీసులు దీనిపై కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలించారు. దర్యాప్తులో నిందితులు వాసాబత్తుల వీరాచారి, పెంటా సత్యనారాయణ, అనకాపల్లి శివప్రసాద్ దొంగనోట్లు ముద్రిస్తున్నట్టు తేలింది. పోతేపల్లిలో ని అద్దె ఇంట్లో కంప్యూటర్, ప్రింటర్లు, ఇంకుబాక్సులు, ఫ్రేమ్‌లు, లామినేట్ ఎక్విప్‌మెంట్లతో దొం గనోట్ల ముద్రణ సాగిస్తున్నట్లు తేలింది. రూ. 200 దొంగ నోట్లు 3, రూ. 500 దొంగనోట్లు 6 స్వాధీనం చేసుకున్నారు. డెస్కటాప్, సీపీయూ, ఫ్రేమ్‌లు, లామినేషన్ ఎక్విప్‌మెంట్, రెండు ప్రింటర్లు, వా టర్ మార్కు పేపర్లు, ఇంకు టేబుల్‌ను సీజ్ చేశా రు. నిందితులను చిలకలపూడి పోలీసులు మంగళవారం చిలకలపూడి రైల్వేగేటు వద్ద అరెస్టు చేశారు. వారి వద్ద రూ. 6500 విలువైన దొంగనోట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు హాజరుపరిచినట్లు డీఎస్పీ తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

యువ కెరటాలు విజయవంతం చేయండి

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : యువతలోని సృజనాత్మకశక్తులను వెలికి తీసేందుకు జనవరి 3,4 తేదీల్లో హిందూ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న యువ కెరటాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మం త్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బందరు డివిజన్ స్థాయిలోని ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్స్‌తో యువకెరటాలు కార్యక్రమంపై మంత్రి సమీక్షించారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకు స్ఫూర్తిని నింపి దశాదిశా నిర్దేశించేందుకు యువ కెరటాలు కార్యక్రమం చేపట్టామన్నారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ఈ కా ర్యక్రమం చేపట్టామన్నారు. స్ఫూర్తిదాయకమైన విజయగాథలు యువతకు అందించాలన్నారు. నిద్రాణంగా దాగి ఉన్న కలలు, నైపుణ్యాలను వెలికి తీయాలన్నా రు. చెడునడత నుంచి సన్మార్గంలో యువతను నడిపేందుకు యువకెరటాలు దోహదపడుతుందన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మెప్మా పీడి సాయిబాబు, బందరు డీఎస్పీ అబ్దుల్ సుబాన్, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీఈవో పీవీజె రామారావు, ఇంటర్ జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ పి.బి. సాల్మన్‌రాజు, అధికారులు పాల్గొన్నారు.


మల్లవోలులో పింఛను అందజేస్తున్న వేదవ్యాస్

సూపర్ సిక్స్ అమలుకు కృషి

గూడూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. మల్లవోలు గ్రామంలో మంగళవారం ఆయన సతీమణి లక్ష్మితో కలసి సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. వేదవ్యాస్ మాట్లాడుతూ, అన్నమాట ప్రకారం పింఛను సొమ్మును పెంచి సకాలంలో ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు దక్కుతుందన్నారు. త్వరలోనే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకం అమలు చేయబోతుందన్నారు. మల్లవోలు గ్రామ టీడీపీ అధ్యక్షుడు కూనపరెడ్డి పాండురంగారావు, మల్లవోలు మాజీ సర్పంచ్ పత్తిపాటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కూనపరెడ్డి పెద్దిరాజు, పత్తిపాటి రెడ్డియ్య, మెట్ల నాగార్జున, తుమ్మల హనుమంతరావు, ముద్దినేని వెంకటేశ్వరరావు, పడవల మోహనత్రినాథ్, తుమ్మల ప్రసన్న, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గూడూరు లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని డీసీ ఛైర్మన్ పోతన స్వామి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్‌ఏ బేగ్, బొర్రా శ్రీను, నలిగిలి కిరణ్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కార్యదర్శులు

ఈవోఆర్డీపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చల్లపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : పెనమలూరు ఈవోఆర్డీ బి.శ్రీనివాసరావుపై దౌర్జన్యం చేసిన ముప్పాళ బద్రినారాయణపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం చల్లపల్లిలో కార్యదర్శులు నిరసన చేపట్టారు. చల్లపల్లి మండలంలోని గ్రేడ్ - 1 టు గ్రేడ్ - 6 కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి ఇన్‌ఛార్జి ఎంపీడీవో రవి శంకర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి, లక్ష్మీపురం, పాగోలు కార్ యదర్శులు పివి.మాధవేంద్రరావు, ఉమామహేశ్వరరావు, పిట్టు రాంబాబు, వీఆర్వో ఆంజనేయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలుగుభాషకు సముచిత స్థానాన్ని కల్పించాలని కోరితే రాజకీయం అండగడతారా?

● వైసీపీపై మండిపడ్డ మండలి బుద్ధప్రసాద్


ఇంగ్లీష్ మీడియానికి వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పు పుస్తకాన్ని చూపుతున్న మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషకు సముచిత స్థానాన్ని కల్పించాలని, తెలుగు మాధ్యమంలో విద్యాబోధన జరగాలని కోరిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు రాజకీయాన్ని అంటగట్టడం వైసీపీకి తగని పని అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు రాజకీయ రంగును పులుముకున్నాయని ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాలపై మండలి బుద్ధప్రసాద్ తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా ఎత్తివేసి ఇంగ్లీష్ మాధ్యమాన్ని కొనసాగించాలని వైఎస్.జగన్మోహన్ రెడ్డి హయాంలో నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం 100 పేజీల తీర్పునిచ్చిందని, హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా సుప్రీం కోర్టుకు వెళ్లి ఆ కేసు హియరింగ్‌కు రాకుండా అడ్డంకులు సృష్టిస్తూ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కాలం గడిపిందని, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాతైనా తెలుగు మాధ్యమంలో బోధన జరగాలన్న తలంపుతో ప్రపంచ రచయితల మహాసభ తీర్మానం చేస్తే ఆ మహాసభలు తెలుగుదేశం పార్టీ కనుసన్నల్లో జరిగాయంటూ లేనిపోని దుష్ప్రచారాలకు పాల్పడటం దురదృష్టమని మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆ మహాసభల్లో గౌరవ అధ్యక్షునిగా ఉన్న తాను మాత్రమే రాజకీయ పార్టీకి చెందినవాడినని, మిగిలిన వారికి రాజకీయ పార్టీలతో ఏలాంటి సంబంధం లేదన్నారు. కనీసం మంత్రులు కూడా హాజరుకాలేదని మండలి గుర్తు చేశారు. తెలుగు భాషా సంస్కృతుల విధ్వంసానికి ఒడిగట్టిన జగన్మోహన్ రెడ్డి నేడు కంచె ఐలయ్యను పక్కన పెట్టుకుని అదే విధ్వంసం కొనసాగించాలని చూస్తున్నారని ఎమ్మెల్యే మండలి పద్దారు. భాష విషయంలో తానెప్పుడు రాజీ పడలేదని తెలుగుదేశం పార్టీతో, కాంగ్రెస్‌తో, చివరకు వైసీపీతో పోరాడానని తెలిపారు. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు భాష విషయంలో తన పోరాటాన్ని ఓ సూచనగా తీసుకుని భాషా పరిరక్షణకు సహకరించాయని, కానీ జగన్ మాత్రం తెలుగు భాష గురించి మాట్లాడే వారిని శత్రువులుగా చూస్తున్నారని,

ఇది ఎంత మాత్రం మంచిది కాదని ఆయన జగన్‌కు హితవు పలికారు. వైసీపీ పాలనలో తెలుగుభాషా, సంస్కృతుల విధ్వంసానికి జరిగిన ప్రయత్నాలు దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గతంలో జగన్మోహన్ రెడ్డి హయాంలో హైకోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకుని తెలుగు భాషలో బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని బుద్ధప్రసాద్ కోరారు.

రెవెన్యూ సదస్సులో సమస్యల వెల్లువ

మోపిదేవి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రీ సర్వే కారణంగా భూముల హెచ్చు తగ్గులు ఏర్పడ్డాయి వాటిని సరిచేయాలని మంగళవారం మెరకనపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో పలువురు రైతులు అర్జీల రూపంలో సమస్యలు వెల్లువెత్తారు. గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి ధనరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ సదస్సులో రెవెన్యూ పరిధిలోని రైతులు 20 మందికిపైగా రీ సర్వే కారణంగా భూములు హెచ్చుతగ్గులు వచ్చాయని, వాటిని సరిచేసి న్యాయం చేయాలని తహసీల్దార్ శ్రీవిద్యకు చిరువోలు లక్ష్మణ, కోసూరు నాగమల్లేశ్వరరావు తదితరులు 15 మంది అర్జీలు అందించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ప్రతి రైతు సద్వినియోగపర్చుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మండల సర్వేయర్ రామకృష్ణ, ఆర్ఐ శ్రీనివాస్, వీఆర్వో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	114, 122, 133
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.545

ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సరం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మాజీ డిప్యూటీ స్పీకర్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్‌లతో పాటు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధరరావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో అభివృద్ధిపథంలో సాగాలని ఆకాంక్షించారు.


అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్

● మంత్రి కొల్లు రవీంద్ర


శారదానగర్‌లో పింఛన్ అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం 31వ డివిజన్ శారదానగర్‌లో లబ్ధిదారు లకు లకు ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్లు మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. వీరవల్లి బసవ నాగేంద్రమ్మ, అనిశెట్టి శేషగిరిరావు, గంజల శశిరేఖలకు వృద్ధాప్య ఫించన్లు అందజేశారు. డయాలసిస్ పేషంట్ వినయ్‌కుమార్‌కు నూతనంగా మంజూరైన రూ.10వేల ఫించన్‌ను మంత్రి అందజేశారు. రవీంద్ర మాట్లాడుతూ, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారిగా ఫించను విధానానికి శ్రీకారం చుట్టార న్నారు. తరువాత కాలంలో రూ.75, రూ.200 కు పెరిగాయన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఒకేసారి రూ.2వేలకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. భారత దేశంలో ఏరాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనంతగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమిప్రభుత్వం" పింఛన్లు అందిస్తోందన్నారు. రాష్ట్రంలో 64 లక్షల మంది ఫించనుదారులకు ఏడాదికి సరాసరి రూ.33 వేల కోట్లకు వెచ్చిస్తోందన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలెండర్లు అందిస్తున్నామని, ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 24 కొత్తగా ఫించన్లు మంజూరు కాగా, వాటిలో నగరంలో 12, గ్రామాలలో 12 మంజూరయ్యాయన్నారు. భార్య చనిపోయిన భర్తలకు కూడా కొన్ని ఫించన్లు మంజూరు చేశామన్నారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, సనగా నాగులు, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ కాంతారావు, తలారి సోమశేఖర్, లంకే శేషగిరిరావు, లంకే హరికృష్ణ, జనసేన నాయకులు మాదివాడ రాము, తదితరులు పాల్గొన్నారు.






న్యూ జోష్

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు ఉమ్మడి కృష్ణాజిల్లా వాసులు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలు దాటాక ప్రజలంతా రోడ్లపైకి వచ్చి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. విజయవాడ నగరంలో పలు చోట్ల పార్టీలు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వీటికి హాజరైన యువత డ్యాన్సులు చేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

పుస్తకాలకు పండగొచ్చింది

- రేపటి నుంచి పుస్తక మహోత్సవం
- ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఐజీఎంఎస్‌లో పూర్తయిన ఏర్పాట్లు
- ఈసారి ఇంగ్లీష్ ప్రచురణకర్తల సందడి


ఆంధ్రజ్యోతి, విజయవాడ: సాహిత్యవాడ విజయవాడలో పుస్తక మహోత్సవానికి సమయం ఆసన్నమైంది. పుస్తకప్రియులు జరుపుకునే ఈ ఉత్సవానికి 2వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా జరిగే పుస్తక మహోత్సవానికి విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. నగరానికి నడిబొడ్డున ఎంజీ రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 35వ పుస్తక మహోత్సవం నిర్వహణ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. మొత్తంగా 290 స్టాల్స్‌ను ఇక్కడ ఏర్పాటు చేశారు. వాటిలో 253 స్టాల్స్ ప్రచురణకర్తలకు సంబంధించినవి కాగా మిగిలిన 40 స్టాల్స్‌ను ప్రభుత్వ శాఖలకు, పత్రికలకు కేటాయించారు. ఈ ఏడాది ఇంగ్లీష్ ప్రచురణల హవా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. 253 స్టాల్స్‌లో 100 స్టాల్స్‌ను ఇంగ్లీష్ ప్రచురణకర్తలు తీసుకున్నారు. ఢిల్లీ, రాజస్థాన్, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, చండీఘడ్ ప్రాంతాల నుంచి ప్రచురణకర్తలు వస్తున్నట్టు వీబీఎఫ్ఎస్ ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా ఆక్స్‌ఫర్డ్, సెజ్, జైన్ పబ్లికేషన్స్, కేంబ్రిడ్జి, పెంగ్విన్ వంటి ప్రముఖసంస్థలు పుస్తక మహోత్సవానికి రాబోతున్నాయి. పుస్తకావిష్కరణలు, ప్రముఖ కవులు, రచయితల శత జయంతి సభల నిర్వహణకు ఒక వేదికను, చిన్నారుల ప్రదర్శనలు, బాలసాహిత్యం నిర్వహించడానికి మరో వేదికను ఏర్పాటు చేశారు. ప్రధాన వేదికకు చెరుకూరి రామోజీరావు సాహిత్య వేదికగా నామకరణం చేశారు. చిన్నారుల ప్రదర్శనకార్యక్రమాప్రదలు నిర్వహించే ప్రతిభా వేదికకు రతన్ టాటా వేదికగా పేరు పెట్టారు. 2వ తేదీ సాయంత్రం పుస్తక మహోత్సవం ద్వారాలు తెరుచుకుంటాయి. దీని ప్రారంభోత్సవానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఆయనతోపాటు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరవుతారని వీబీఎఫ్ఎస్ తెలిపింది.



ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు

మారుతున్న వేదికలు

విజయవాడలో పుస్తక మహోత్సవం నిర్వహించడం మొదలు పెట్టినప్పటి నుంచి స్వరాజ్య మైదానం దానికి చిరునామాగా ఉండేది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఈ చిరునామా మారుతూ వచ్చింది. విజయవాడలో మొదటిసారిగా 1989లో నేషనల్ బుక్ ట్రస్ట్ స్వరాజ్యమైదానంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసింది. తర్వాత 1990లోను నిర్వహించింది. అనంతరం 1991లో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఏర్పడింది. అదే సంవత్సరం స్వరాజ్య మైదానంలో వీబీఎఫ్ఎస్ ఆధ్వర్యంలో తొలి పుస్తక మహోత్సవం నిర్వహించారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ఈ మహోత్సవం జరుగుతోంది. కొవిడ్ సమయంలో లాక్‌డౌన్ కారణంగా 2020లో జరగలేదు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. దీనితో స్వరాజ్య మైదానం నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోకి మహోత్సవం చేరింది. 2023, 2024లో ఇక్కడే పుస్తక మహోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ ప్రాంగణం స్టాల్స్ ఏర్పాటుకు సరిపడకపోవడంతో కొత్త ప్రాంగణాన్ని వీబీఎఫ్ఎస్ ప్రతినిధులు వెతకాల్సి వచ్చింది. వాస్తవంగా వైసీపీ హయాంలోనే ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించాలని భావించారు. దీనికి అప్పటి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఈ ఏడాది వీబీఎఫ్ఎస్ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి పరిస్థితిని, సమస్యను వివరించారు. ఆయన చొరవతో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 2025 పుస్తక మహోత్సవం ముస్తాబవుతోంది.



ఏపీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ చిరంజీవి చౌదరి

అటవీశాఖ అధికారుల డైరీ ఆవిష్కరణ

విజయవాడ-ఆంధ్రజ్యోతి: ఏపీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ముద్రించిన 2025 డైరీని ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ చిరంజీవి చౌదరి ఆవిష్కరించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, విజయవాడ ఫారెస్ట్ రేంజి ఆఫీసర్ కే శ్రీనివాసులరెడ్డితోపాటు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు టి.ఉమామహేశ్వర రెడ్డి, డి.శ్రీవిద్య, ఎస్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

9న తపాలా ఫిర్యాదుల స్వీకరణ

లబ్బీపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని తపాలా కార్యాలయాల్లో అందించే సేవలకు సంబంధించిన ఫిర్యాదులను జనవరి 9న విజయవాడ సర్కిల్ ఆఫీసులో స్వీకరించనున్నట్టు చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కె.ప్రకాష్ తెలిపారు. పోస్ట్ ద్వారా ఫిర్యాదులు పంపేవారు జనవరి 6లోపు నీలంరాజు రంగారావు, అసిస్టెంట్ డైరెక్టర్ (ఫిర్యాదులు, నిర్వహణ), చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్, విజయవాడ-5200013. కార్యాలయానికి పోస్ట్‌లో పంపాలని, పోస్ట్ కవర్‌పై డాక్ అదాలత్ అని పెద్ద అక్షరాలతో రాసి పంపవచ్చని తెలిపారు. అలాగే నేరుగా ఫిర్యాదుల పరిష్కారానికి జనవరి 9న చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాయయానికి ఉదయం 11గంటలకు అదాలత్‌కు హాజరుకావచ్చని, వర్చువల్‌గానూ పాల్గొనవచ్చన్నారు. వచ్చిన ఫిర్యాదులు పరిశీలించాక ఫిర్యాదుదారుడికి పరిష్కారం లెటర్, ఈ-మెయిల్‌లో తెలియజేస్తామన్నారు.



ఎంపికైన టీటీ జట్టుతో సునీత

సౌత్‌జోన్ టీటీ టోర్నీకి కృష్ణావర్శిటీ టీమ్ ఎంపిక

విజయవాడ స్పోర్ట్సు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చెన్నైలో జనవరి 3 నుంచి 5 వరకు అమిత్ వర్శిటీ ఆధ్వర్యంలో జరిగే సౌత్‌జోన్ ఇంట ర్ వర్శిటీ మహిళా టేబుల్ టెన్నిస్ టోర్నీకి కృష్ణా వర్శిటీ జట్టును ఎంపిక చేసినట్టు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచంట సునీత ఒక ప్రకటనలో తెలిపారు. కే జోషిత, ఏ నిహారిక (కేవీఎస్ఆర్ స్కాప్స్), ఏ రజనీ, కే ఉమామహేశ్వ రి (ఎస్‌డీఎంఎస్ఎంకే), కే ప్రణీత (పీబీ సిద్ధార్థ కాలేజ్) బరిలో దిగుతున్నారు.

1998 డీఎస్సీ మిగిలిన అభ్యర్థులకు న్యాయం చేయాలి

ధర్నాచౌక్, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం 1998 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేస్తామని చెప్పి ఉద్యోగ నియామక పక్రియలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయకుండా బీసీ, ఎస్సీ, వికలాంగ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేసిందని అఖిల భారత ఓబీసీ సం ఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మండిపడ్డా రు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. 1998 డీఎస్సీలో ఇంకా 594 పోస్టులు ఉన్నాయని ఇటీవల అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి ప్రకటించడంపై హర్షం వ్య క్తం చేశారు. 1998 డీఎస్సీలో మిగిలిన అభ్యర్థులకు న్యాయం చేసే అంశం పై 1998 డీఎస్సీ కమిటీతో చర్చలు జరపాని మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చే శారు. ఈ నెల 3న మంగళగిరిలో అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, టీడీపీ రాష్ట్ర అ ధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలుస్తామన్నారు. 1998 డీఎస్సీ మిగిలిన అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

వృత్తి డీజే.. ప్రవృత్తి చైన్‌స్నాచింగ్

- ఆర్నెల్లలో 8 చోరీలు, ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన దుండగుడు
- రూ.12 లక్షల విలువైన బంగారు ఆభరణాల స్వాధీనం

జగ్గయ్యపేట, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): డీజేలు ఏర్పాటుచేసే వృత్తిలో ఉన్న ఒక వ్యక్తి దుర్వ్యసనాలకు గురై, జల్సాలు చేసేందుకు ఒంటరిగా ఉన్న మహిళల మెడల్లో చైన్‌లు దొంగతనం చేయడానికి అలవాటుపడ్డాడు. వరుసగా ఆంధ్ర, తెలంగాణలో ఆర్నెల్లలో 8 దోపిడీలకు పాల్పడి ఎట్టకేలకు వత్సవాయి పోలీసులకు చిక్కాడు. మంగళవారం జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో నందిగామ ఏసీపీ ఏబీజీ తిలక్ ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో నిందితుడితో పాటు అతడు చోరీ చేసిన రూ.12లక్షలు విలువైన బంగారు ఆభరణాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన డీజే మైక్‌సెట్స్ ఆపరేటర్ బర్మావత్ నాగరాజు (36) ఒంటరిగా పనులకు వెళ్లే మహిళలను ఎంచుకుని బైక్‌పై వెళ్తూ చైన్లు లాక్కొని వెళ్లిపోతున్నాడు. అతడిపై తెలంగాణలోని గరిడేపల్లి పీఎస్, చిలుకూరు పీఎస్ పరిధిలో బేతవోలు, మన రాష్ట్రంలో తెనాలి రైల్వేస్టేషన్, జగ్గయ్యపేట సర్కిల్, పెనుగంచిప్రోలు స్టేషన్, నందిగామ పీఎస్, వత్సవాయి పీఎస్‌లోని భీమవరంలో, తాజాగా మూడు రోజుల క్రితం నందిగామ మండలం అనాసాగరం వద్ద బైక్‌పై వెళ్తున్న వారి మెడలో చైన్ తెంచేందుకు ప్రయత్నించి విఫలమై, అదే రోజు వత్సవాయి పోలీస్ స్టేషన్ పరిధిలో చినమోదుగపల్లిలో మహిళ మెడలో చైన్ తెంచుకుని పరారైయ్యాడు. వరుస చోరీలతో సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. జగ్గయ్యపేట ఎస్సై-2 వెంకటేశ్వరరావు, వత్సవాయి ఎస్సై ఉమామహేశ్వరరావుతో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. మంగళవారం అతడిని అదుపులోకి తీసుకోగా రూ.12లక్షలు విలువైన 176 గ్రాముల బంగారం బయటపడింది. దర్యాప్తులో పాలు పంచుకున్న ఏఎస్సై శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు సురేష్, జాలయ్య, హరికృష్ణకు సీపీ ప్రత్యేకంగా నగదు రివార్డులు అందజేశారు. ఏసీపీ తిలక్ వారిని దుశ్శాలువాలతో సత్కరించారు. అతి స్వల్ప కాలంలో నిందితుడిని పట్టుకుని విలువైన ఆభరణాలను రికవరి చేశామన్నారు. సమా వేశంలో సీఐ పీ.వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట ఎస్సై-2 వెంకటేశ్వరరావు, వత్సవాయి ఎస్సై ఉమామహేశ్వరరావు, ఏఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.



బంగారు చైన్లు, నిందితుడిని విలేకర్లకు చూపుతున్న నందిగామ ఏసీపీ తిలక్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

సమగ్రంగా పరిశీలించి బాండ్లు అందించండి

- టీడీఆర్ బాండ్స్ కమిటీ సమీక్షలో కమిషనర్ ధ్యానచంద్ర

చిట్టినగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సమగ్రంగా పరిశీలన చేసి లబ్ధిదారులకు టీడీఆర్ బాండ్లను అందజేయాలని కమిషనర్ ధ్యానచంద్ర కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం కమిషనర్ ధ్యానచంద్ర తన చాంబర్‌లో టీడీఆర్ బాండ్స్ కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్-1 పరిధిలోని భవానీపురం ప్రాంతంలోని పున్నమిఘాట్ వద్దనున్న ప్రాంతం, ఆంధ్రప్రభ కాలనీ రోడ్డు విస్తరణ, డోర్నకల్ రోడ్డు విస్తరణ, కార్ల మార్క్సురోడ్ విస్తరణ, సర్కిల్-3 పరిధిలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి యనమలకుదురు డొంక రోడ్డు విస్తరణపై చర్చించారు. ఈ సందర్భంలో టీడీఆర్ బాండ్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 14 దరఖాస్తులపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమిటీ సభ్యులందరూ వచ్చిన దరఖాస్తులపై సమగ్ర విచారణ చేసి రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం ఉందా, లేదా అని నిర్ధారించుకుని, మరోసారి రికార్డ్ వెరిఫై చేసి, ప్రభుత్వం అనుమతులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తర మండల తహసీల్దార్ సూర్యారావు, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జీ సృజన, జాయింట్ సబ్ రిజిస్టర్ గుణదల నందేశ్వరరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్‌బాబు, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈశ్వర్ స్వచ్ఛంద పదవీ విరమణ

వన్‌టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఏపీ మునిసిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొప్పలపూడి ఈశ్వర్ మంగళవారం స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. విజయవాడ వీఎంసీ కార్యాలయంలో ఏపీ మునిసిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ విఎంసీ యూనిట్ అధ్యక్షుడు తిమ్మసత్తి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సలీం అహ్మద్ ఆధ్వర్యంలో అభినందన సన్మానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘాల నేతలు కె.శివరామప్రసాద్, రవి, శ్రీనివాసరావు, వి.విజయలక్ష్మి, సంగీతరావు, జి.నాగరాజు, విశ్వనాథరెడ్డి, గాలి సుధాకర్, మోహన్ గోపాల్, అమర్నాథ్ రెడ్డి, ఎస్.వెంకట కృష్ణ, కె.కళ్యాణ చక్రవర్తి, ఎం. అప్పలరాజు, జాన్‌పాల్‌తో పాటు వీఎంసీ అధికారులు, ఉద్యోగులు ఈశ్వర్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ

మొగల్రాజపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఈ నెలలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి నిమిత్తం జనశిక్షణా సంస్థాన్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు డైరెక్టర్ ఏ పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యూటీషియన్ కోర్సు, జ్యూట్ ప్రొడక్టు మేకింగ్, కటింగ్ టైలరింగ్, డ్రెస్ డిజైనింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, టెక్స్‌టైల్ ప్రింటింగ్, మిర్రర్ వర్క్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, హోమ్‌క్రాఫ్ట్, జామ్ జ్యూస్ తయారీ, రిఫ్రిజరేషన్ వర్క్, ప్యాకింగ్ మొదలైన వాటిలో శిక్షణ ఇస్తామని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు విజయవాడలోని మొగల్రాజపురం రావి చెట్టు సెంటర్ వద్ద ఉన్న జనశిక్షణా సంస్థాన్ లేదా ఫోన్ 0866- 2470420లో సంప్రదించవచ్చన్నారు.

ఇన్ సర్వీసు చదువుకు జిల్లా స్థాయిలోనే అనుమతివ్వాలి

- బహుజన టీచర్ల సంఘం వినతి

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఇన్ సర్వీసులో చదువుకునేందుకు జిల్లాస్థాయిలోనే అనుమతివ్వాలని బహుజన టీచర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.మనోజ్‌కుమార్, సీహెచ్ రమేశ్ కోరారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజును మంగళవారం ప్రధాన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. జీవో 342 ప్రకారం అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ టీచర్లు ఇన్ సర్వీసులో బీఈడీ, ఆపై చదువులు చదువుకోవచ్చన్నారు. దీనికి గతంలో జిల్లా స్థాయిలోనే అనుమతిచ్చేవారని, ఇప్పుడు అనుమతి కోసం కమిషనర్ కార్యాలయానికి పంపడం వల్ల ఆలస్యమై, సీట్లు కోల్పోతున్నారని, సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.






ప్లస్, మైనస్, ఇంటూ, భాగహారం ఆకారాల్లో కూర్చొన్న విద్యార్థులు

గుబాళించిన గణితం

వన్‌టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): విద్యాధరపురం దళవాయి సుబ్బరామయ్య వీఎంసీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉత్సాహపూరిత వాతావరణంలో ఆసక్తికరంగా గణిత ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమాలన్నీ గణితం ఆధారంగానే జరిగాయి. ముగ్గులు, పాటలు, ప్రాజెక్టులు, చార్టులు, సందేశాలన్నీ గణితం గురించే సాగాయి. గణిత శాస్త్రవేత్తల చిత్రపటాలు, తదితర అంశాలతో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కేబీఎన్ కళాశాల గణిత విభాగాధిపతి కల్మా ముఖ్య అతిథిగా విచ్చేసి సందేశం ఇచ్చారు. గణితం లేనిదే ఏ శాస్త్రం ముందుకు సాగదన్నారు. ఆడుతూ గణితం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచానికి గణిత శాస్త్రవేత్తలు అపూర్వమైన విజ్ఞానాన్ని అందించారన్నారు. చిన్న వయస్సులోనే అనారోగ్యంతో మరణించిన శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని జాతీయ గణిత దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు గణితాన్ని అవగాహనపరచుకునేందుకు పోటీలు నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుకున్న ప్రతి పుస్తకంపై ఒక గణిత శాస్త్రవేత్త చిత్రపటాన్ని అతికించుకునేలా శిక్షణ ఇవ్వటం ముదావహమన్నారు. గణితం ప్రాధాన్యతతో ముగ్గులను వేయటంపై శిక్షణ ఇవ్వటం ఆశ్చర్యకరమన్నారు. కేబీఎన్ కళాశాల తరపున పాఠశాలకు రూ.20వేల విలువైన గణిత బోధన సామగ్రి కిట్‌ను అందించారు. ప్రధానోపాధ్యాయుడు మాతంగి కోటయ్య మాట్లాడుతూ గణితం ఒక సబ్జెక్టు కాదని, అది ఒక భాష, అంతకన్న ఒక జీవన విధానమన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్‌తో పాటు గణిత శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఆంధ్రప్రదేశ్ మేథమేటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు ధృవపత్రాలు అందించారు. పాఠశాల ఉపాధ్యాయుడు డీవీ మురళీ ప్రసాద్, జ్యోతిర్మయి, సి.హెచ్.వి.ఎస్.వి. ప్రసాద్, విజయలక్ష్మి, శారద, అన్నపూర్ణ, వసంతలక్ష్మి పాల్గొన్నారు.

దళవాయిలో ఘనంగా గణితోత్సవం



గణిత కిట్‌ను అందిస్తున్న కల్మా

దుర్గమ్మ సన్నిధిలో టీటీడీ ఈవో దంపతులు



వన్‌టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో జె.శ్యామలరావు దంపతులు మంగళవారం ఆలయానికి విచ్చేసి దర్శించుకున్నారు. ఈవో రామారావు వారికి ఆలయ మర్యాదలు అందజేసి అమ్మవారి దర్శనం కల్పించారు. అధికారులు చిత్రపటం, లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం ఇవ్వగా వేద పండితులు వేద ఆశీస్సులిచ్చారు.

రెండోరోజు లెక్కింపులో రూ.2,10,58,165 నగదు రాక



దుర్గగుడిలో సోమవారం మొదలైన కానుకల లెక్కింపు మంగళవారం కొనసాగింది. రూ.2,10,58,165 నగదు రూపంలో కానుకలు లభించాయి. బంగారం 120 గ్రాములు, వెండి 10 కిలోల 535 గ్రాములు రాగా అమెరికన్ డాలర్లు 98, సౌదీ రియాల్స్ 535, యూరప్ యూరోలు 20, అరబ్ ఎమిరేట్స్ దిర్హమ్స్ 60, కెనడా డాలర్లు 5, సింగపూర్ డాలర్లు 44, మలేషియా రింగెట్లు 10 కానుకలుగా లభించాయి. కాగా, సోమవారం నాటి లెక్కింపులో రూ.2,70,66,162 నగదు రూపంలో లభించింది. మొత్తంగా 2 రోజులకుగాను రూ.4,81,24,327 నగదు లభించింది.

దుర్గమ్మ దర్శనానికి వచ్చి స్పృహ తప్పిన వృద్ధురాలు



స్పృహ తప్పిన అచ్చియమ్మ

విజయవాడలోని చిట్టినగర్‌కు చెందిన యిలిపిల్లి అచ్చయమ్మ (65) మంగళవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి వచ్చి దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందిపడుతున్న ఆమె స్పృహతప్పి పడిపోయారు. వెంటనే భక్తులు ఆమె సమాచారాన్ని పోలీసులకు, దేవస్థానానికి తెలిపారు. ఉచిత క్యూలో దర్శనానికి నిలబడి న ఆమె పడిపోవటంతో వన్‌టౌన్ అవుట్ పోస్టు పోలీసులు స్పందించి పరిచర్య చేసి ఆసుపత్రికి తరలించారు. హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు తన రెండు చేతులతో ఆమెను పైకి ఎత్తుకుని ప్రథమ చికిత్సా కేంద్రానికి తరలించారు. అ చ్చయమ్మకు ఎలాంటి ప్రాణాపాయం లేదని, కోలుకుంటున్నారని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు చొరవ ప్రతిఒక్కరి ప్రశంసలు అందుకుంది.

నేరాలు బాగా తగ్గాయి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ గంగాధరరావు

మచిలీపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : గత ఏడాదితో పోల్చిచూస్తే 2024లో జిల్లాలో నేరాల సంఖ్య తగ్గిందని ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు. 2024 సంవత్సర నేర గణాంకాల నివేదికను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. 2023లో మొ త్తం 9813 కేసులు నమోదు కాగా, 2024లో పోలీసు వారు చేపట్టిన ముందస్తుచర్యలు, కమ్యూనిటీ పోలీసింగ్, గ్రామాల్లో పర్యటించి సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించ డంతో 9719 కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా డేఅండ్ నైట్ బీట్ల సంఖ్య పెంచటమే కాక, నేరం జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రతిప్రాంతంలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయటం, సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని నేరాలగురించి ముందస్తు సమాచార సేకరణ, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేరాలను నియంత్రించటం జరిగిందన్నారు.

కేసుల వివరాలు ఇలా

జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు 2023లో 4764నమోదుకాగా, 2024లో 5264నమోదైనట్లు ఎస్పీ గంగాధర్ తెలిపారు. శారీరక నేరాలు 2023లో 1113 నమోదు కాగా, 2024లో 1073 కేసులు. ఆస్తిసంబంధిత నేరాలు 2024 సంవత్సరంలో 657 కేసులు న మోదు కాగా 2024లో 713 కేసులునమోదైనట్లు తెలిపారు. మహిళలపై 2023లో 1097 కేసులు నమోదుకాగా 2024లో 980 కేసులు నమోదయ్యాయన్నారు. పోలీసు అధికారులు కాలేజీలు, విద్యాసంస్థల్లో విస్తృతంగా పర్యటించి చట్టాలపై అవగాహన కల్పించడం, శక్తిటీం ఏర్పాటు చేయటం, డయల్ 100/112 హెల్ప్‌లైన్ నెంబర్లపై అవగాహన కల్పించటంతోపాటు ప్రతి విద్యాసంస్థలపై పూర్తి నిఘాను ఏర్పాటుచేశామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసులు 2023లలో 71 కేసులు కాగా 2024లో 73 కేసులు నమోదయ్యాయన్నారు. సైబర్‌నేరాలు 2023లో 73 కేసులు నమోదుకాగా 2024లలో 100 కేసులు నమోదైనట్లు తెలిపారు.. లోన్ యాప్స్ పై ప్రత్యేక దృష్టిసారించి ప్రత్యేకబృందాలను ఏర్పాటుచేసి అనేక మంది జాతీయ, అంతర్జాతీయ నేరస్తులను చట్టం ముందు నిలబెట్టడం జరిగిందన్నారు. ఆలాగే ఆన్‌లైన్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. 2023లో 277 ఛీటింగ్ కేసులు నమోదు కాగా 2024లో 249 కేసులు నమోదయ్యాయనీ, మాదక ద్రవ్యాలకు సంబంధించి 2023లో 84 కేసులు నమోదు చేసి 562 మంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 659.81కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. 2024లలో 25 కేసులకు సంబంధించి 124 మందిని అదుపులోకి తీసుకుని 426.19 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పాతనేరస్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయటం, గంజాయి విక్రయాలను, వినియోగాన్ని, రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గంజాయి నివారణకు కృషిచేయటం వలన గంజాయి కేసులు తగ్గేందుకు కారణమన్నారు. 2024లో 768 రహదారి ప్రమాదాలు జరగ్గా 336 మంది మరణించగా, 772 మంది క్షతగాత్రులైనట్లు వివరించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్నప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బ్లింకర్స్, రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు, బారిగేడ్స్‌లను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. 2024లో 448 డంకన్ డ్రైవ్ కేసులు నమోదుచేసి రూ. 31,19,500 లను జరిమానాగా వసూలు చేశామన్నారు. ఎంవీ యాక్టు కేసులు 97,731 చలానాలలకు సంబంధించి రూ.3,35,86,465 జరిమానా వసూలు చేయటం జరిగిందన్నారు. 2024లో మొత్తం నాలుగు సార్లు లోక్ అదాలత్‌లు నిర్వహించగా జిల్లా పోలీసు శాఖ తరపున 11014 కేసులు రాజీ చేయటం జరిగిందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాజిల్లా వరుసగా మూడు సార్లు మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు.

సీసీ కెమెరా నిఘా

నేరాల నియంత్రణకు, ప్రజారక్షణ కోసం ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటుచేయటమే కాకుండా, వ్యాపార యజమానులతో మాట్లాడి కెమెరాలు అమర్చుకునేలా వారిని అవగాహన పరుస్తూ సీసీ కెమెరాలు అమర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీసీటీవీ కెమేరాల ద్వారా 2023లో 49 కేసులు ఛేదించగా, 2024లో 113 కేసులు ఛేదించినట్లు చెప్పారు.

ప్రజలకు చేరువగా నూతన ఆవిష్కరణలు

పోగొట్టుకున్న మొబైల్స్‌ను బాధితులకు అందచేయాలనే ఉద్దేశ్యంతో మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటుచేసి 390 మొబైల్స్‌ను బాధితులకు అందచేసినట్లు ఎస్పీ తెలిపారు. మహిళల భద్రతకు, భరోసాగా 40మంది సభ్యులతో శక్తి టీమ్‌లను ఏర్పాటుచేసి విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పోలీసుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి విరామం కల్పించటానికి స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేశామన్నారు. రహదారి ప్రమాదాల నేపథ్యంలో హెల్మెట్ ఆవశ్యకతను ప్రజలకు తెలియచేయటంతోపాటు, ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించామన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి మాస్టర్ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు కోపరేటివ్ సొసైటీ సభ్యుడు లోన్ తీసుకుని మరణిస్తే లోన్ అమౌంట్‌ను పూర్తిగా రద్దుచేసి ఇన్సూరెన్స్ అమౌంట్‌ను కుటుంబానికి అందించి వారి కుటుంబానికి అండగా పోలీసుశాఖ ఉందనే భరోసాని ఇస్తున్నట్లు తెలిపారు. మరణించిన హోంగార్డు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ నియామక పత్రాలు అందించి వారి కుటుంబంలో వెలుగులు నింపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ వీవీ నాయుడు, ఏఆర్ ఏఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఛేదించిన కేసులు ఇవే

పలు కేసులను 2024లో చాకచక్యంగా ఛేదించినట్లు ఎస్పీ గంగాధరరావు తెలిపారు. కంకిపాడు, బందరు తాలూకా, పమిడిముక్కల పోలీస్‌స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన అంతర్‌జిల్లా నేరస్థులను అదుపులోకి తీసుకుని వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చల్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో హత్య కేసును ఛేదించామనీ, ఉయ్యూరు రూరల్‌స్టేషన్ పరిధిలో మహిళ మెడలో బంగారు చైన్ లాక్కెళ్లిన ఘటనను 48 గంటల్లో ఛేదించామనీ, తోట్లవల్లూరు పీఎస్ పరిధిలో సీసీ కెమేరాల ద్వారా చోరీ కేసు ఛేదించటం, వీరవల్లి పీఎస్ పరిధిలో చోరీకేసును, బంటుమిల్లి పీఎస్ పరిధిలో కరెంటు మోటార్ల చోరీ, ఆర్‌పేట పీఎస్ పరిధిలో బ్యాంకులావాదేవీలకు సంబంధించిన పాత నేరస్థుడిని, గన్నవరం పీఎస్ పరిధిలో చోరీలకు పాల్పడున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుంచి పారిపోయిన మైనర్ పిల్లలను సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చామన్నారు. మచిలీపట్నం పీఎస్ పరిధిలో ముగ్గురు చిన్నారులను ఆరు గంటల వ్యవధిలో, ఇనకుదురు పీఎస్ పరిధిలో ముగ్గురు బాలికలను 12గంటల వ్యవధిలో గుర్తించి సురక్షితంగా ఇంటికి చేర్చామన్నారు. సీసీ కెమెరాలు, సామాజిక మాధ్యమాలు, కాల్‌డేటా విశ్లేషణ ద్వారా ఈ కేసులను సులభంగా పరిష్కరించినట్లు తెలిపారు. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో ఐదు రోజుల పసికందును అపహ రించగా, సీసీ కెమేరాల ఆధారంగా కేవలం మూ డు గంటల్లో గుర్తించినట్లు తెలిపారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాల ఘటనలలో 112కు వచ్చిన కాల్ ఆధారంగా తక్షణమే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ ప్రారంభించారనీ, ప్రజాప్రతినిధులతోకలిసి విద్యార్థులకు తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిదర్యాప్తును ముమ్మరం చేసి ఛేదించినట్లు తెలిపారు.



చలో అస్సాం!

(7వ పేజీ తరువాయి)

కేసులో కొడాలి నాని కూడా అరెస్ట్ అయ్యే అవకాశముందని సమాచారం. గతంలో అరెస్టయిన 13 మంది నిందితులను గుడివాడ వన్‌టౌన్ పోలీసులు కస్టడీకి తీసుకుని రెండు రోజుల పాటు విచారించారు. ఆ సమయంలో వారు కొడాలి నాని ఆదేశాల మేరకే తాము దాడులకు పాల్పడ్డామని వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాళీ నుంచి కూడా వీలైనంత సమాచారాన్ని సేకరించి నానిపైన కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

ఐదేళ్లు చెలరేగిపోయిన గడ్డం గ్యాంగ్

గుడివాడలో గడ్డం గ్యాంగ్ ముసుగులో కొడాలి నాని అనుచరులు చేసిన ఆగడాలు అన్నీ ఇన్నీ కావు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రాక ముందే ఇక్కడ నాని అనుచరులు టీడీపీ శ్రేణులపై దాడులకు తెగబడటం మొదలుపెట్టారు. 2019 మే 24వ తేదీన ఎన్నికల కౌంటింగ్ రోజున బందరులోని కౌంటింగ్ సెంటర్ నుంచి తిరిగి వస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కారుపై కొడాలి నాని అనుచరులు దాడి చేశారు. ఆ తర్వాత యలవర్తి శ్రీనివాసరావుకు చెందిన హోటల్‌పై దాడి చేసి నాని అనుచరులు విధ్వంసం సృష్టించారు.

● 2022లో శాంతియుతంగా సాగుతున్న అమరావతి పాదయాత్రలోకి చొరబడిన కాళీ, అతని అనుచరులు పాదయాత్రలో ఉన్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు అక్కడే ఉన్నా కనీసం వారిని నిలువరించే ప్రయత్నం చేయలేదు.

● కొడాలి నాని ఆధ్వర్యంలో 2022 సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కేసినో వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ నియమించిన నిజనిర్ధారణ కమిటీపై ఏకంగా కొడాలి నాని ముఖ్య అనుచరులు దుక్కిపాటి శశిభూషణ్, మెరుగుమాల కాళీ స్వయంగా దాడికి పాల్పడ్డారు.

● 2022 డిసెంబరు 25న రావి వెంకటేశ్వరరావు హత్యకు కాళీ తన అనుచరులు ప్రయత్నించారు. పెట్రోలు సంచులతోపాటు రాడ్లు, కర్రలతో దాడికి తెగబడ్డారు. అడ్డువచ్చిన పోలీసులపైన, ఈ తంతును చిత్రీకరిస్తున్న పాత్రికేయులపైన కూడా దాడి చేశారు. వీరిని నిలువరించాల్సిన పోలీసులు తిరిగి టీడీపీ శ్రేణులపై లాఠీలు ఝుళిపించారు. అప్పట్లో వన్‌టౌన్ సీఐగా ఉన్న గోవిందరాజులు స్వయంగా లాఠీ చార్జికి పాల్పడటం వివాదాస్పదమైంది.

● 2024 జనవరి 18న స్థానిక బైపాస్ రోడ్డులోని టీడీపీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ స్టేడియానికి బయలుదేరిన నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. టీడీపీ వాహన శ్రేణికి అడ్డుగా పోలీసులు పెట్టిన బారికేడ్లను టీడీపీ శ్రేణులు తోసివేశారు. దీంతో అసహనానికి గురైన అప్పటి వన్‌టౌన్ సీఐ ఇంద్ర శ్రీనివాసరావు టీడీపీ కార్యకర్తలపై లాఠీలతో విరుచుకుపడ్డారు.

● ఒంగోలుకు చెందిన సొంత పార్టీ నాయకుడు సుబ్బారావు గుప్తా అప్పటి సీఎం జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడారన్న కారణంగా అతనిపై గడ్డం గ్యాంగ్ దాడికి తెగబడింది.

ప్రభుత్వాధికారులనూ వదల్లేదు...

● ఎమ్మెల్యే కొడాలి నాని క్యాంపు కార్యాలయంలో అప్పటి తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావుపై కాళీ అతని అనుచరులు దాడి చేశారు. తన సమక్షంలోనే దాడి జరిగినా ఎమ్మెల్యే నాని కనీసం స్పందించలేదు. ● మట్టి అక్రమ తోలకాలను అడ్డుకున్నాడనే నెపంతో అప్పటి ఆర్‌ఐ అరవింద్‌పై కాళీ అతని అనుచరులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు మాత్రం ఆర్‌ఐపైనే తిరిగి కేసు నమోదు చేయడం విశేషం. ఈ దాడులన్నింటిలోనూ ప్రధాన పాత్రధారి కాళీ, అతని అనుచరులే.

గన్నవరంలో కాళీపై హత్యాయత్నం కేసు

కృష్ణాజిల్లాలోనే ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థలుగా పేరొందిన వేమూరి కోదండ రామయ్య, వేములపల్లి నాగభూషణం(వీకేఆర్ - వీఎన్‌బీ) ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్‌ను తన పరం చేసుకునేందుకు వైసీపీ హయాంలో అప్పటి మంత్రి కొడాలి నాని, ఆయన అనుచరగణం ఏకంగా ఆ సంస్థల ప్రెసిడెంట్‌నే హత్య చేసేందుకు పథకం వేశారు. సుమారు రూ.300 కోట్ల విలువైన ఆస్తులను తమ ఖాతాలో వేసుకునేందుకు మంత్రి పావులు కదిపారు. తమకు అడ్డుగా ఉన్న ఈ విద్యాసంస్థల ప్రెసిడెంట్ మోపర్తి కాశీ వెంకటేశ్వరరావుపై మంత్రి అనుచరులు గన్నవరం వద్ద దాడికి దిగి హత్య చేసేందుకు ప్రయత్నించారు. హైదరాబాద్‌లో ఉండే కాశీ వెంకటేశ్వరరావు 2022 మార్చి 9న గుడివాడ వచ్చారు. అదే రోజు రాత్రి ఆయన హైదరాబాద్ తిరుగు ప్రయాణమయ్యారు. గన్నవరం సమీపంలో ఐదుగురు వ్యక్తులు బైక్‌పై వచ్చి కాశీ వెంకటేశ్వరరావుపై దాడి చేసి, ఆయన్ను చంపేందుకు ప్రయత్నించారు. ఈ దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై కాశీ వెంకటేశ్వరరావు గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దాడిలో కాళీ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. కాళీతోపాటు అతనికి వరుసకు సోదరుడయ్యే రాజేశ్, శ్రీనివాసు కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు.

కదులుతున్న డొంక

(7వ పేజీ తరువాయి)

నలుగురు రిమాండ్‌లో ఉన్నారు. ఏ-6గా ఉన్న పేర్ని నానిని వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.మాజీ మంత్రి పేర్ని నానికి చెందిన గోడౌన్‌ల మేనేజర్ మానస తేజ పోలీసుల విచారణలో వెల్లడించిన వివరాల ఆధారంగా పీడీఎస్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని పేరును ఏ-6గా సోమవారం అర్ధరాత్రి పోలీసులు నమోదు చేశారు. మంగళవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో పోలీస్ బృందాలు పేర్ని నాని ఇంటి వద్దకు వెళ్లాయి. అప్పటికే ఆయన ఇంటి వద్ద లేకపోవడ పోవడంతో తెల్లవారే వరకు మచిలీపట్నంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు పేర్ని నాని కోసం గాలింపు చేపట్టారు. అయినా పేర్ని ఆచూకీని పోలీసులు కనిపెట్టలేక పోయారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి పెనమలూరులో పేర్ని నానిని పోలీసులు అదుపులోకి తీ సుకున్నారనే ప్రచారం జరిగింది. అక్కడి నుంచి ఉంగుటూరు, వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించినట్లు, మీడియా, సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేశాయి. అయితే పీడీఎస్ బియ్యం మాయం కేసులో ఏ-6గా పేర్ని నాని పేరును చేర్చడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారని, హైకోర్టు నిర్ణయాన్ని బట్టి తదుపరి చర్యలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలిపారు. పేర్ని నానిని అదుపులోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. పేర్ని నానిని పీడీఎస్ బియ్యం మాయం కేసులో వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు వెలువడ్డాయని, ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు చెబుతున్నారు. గోడౌన్ మేనేజర్ మానసతేజను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించిన సమయంలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడైనట్లు తెలిసింది. మానసతేజ తన యజమాని పేర్ని నాని చెప్పినట్లుగానే నగదు తన ఖాతాలో జమ చేయించుకొని, ఇతరుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు పోలీసులు చెబుతున్నారు. మానసతేజ, మిల్లు యజమాని, లారీ డ్రైవర్ మధ్య నగదు లావాదేవీలు రూ.24 లక్షల వరకు జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు. ఇంకా విచారణ జరుగుతోందని, మరి కొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. మానసతేజ అప్రూవర్‌గా మారే అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది.

అక్రమాలు చేసిన వారికి శిక్ష తప్పదు

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రజల బియ్యం అక్రమంగా గిడ్డంగి నుంచి తరలించిన పేర్ని నాని, ఆయన అనుయాయులకు శిక్ష తప్పదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పేర్ని జయసుధకు బెయిల్ వచ్చిందని వైసీపీ నాయకులు సంబరపడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ స్కామ్‌లో నిందితుడు, గిడ్డంగి మేనేజర్ మానసతేజ, మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగారావులతో పాటు పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారన్నారు. చట్టరీత్యా అక్రమంగా బి య్యాన్ని దొంగిలించిన పేర్ని నానికి శిక్ష తప్పదన్నారు. 378 మెట్రిక్ టన్నుల బియ్యం గల్లంతయిందని, రూ. 3 కోట్ల 37 లక్షల జరిమానా చెల్లించాల్సి వచ్చిందన్నారు. పరోక్షంగా తప్పు ఒప్పుకున్న పేర్ని నాని బియ్యాన్ని అక్రమంగా గిడ్డంగి నుంచి అమ్మేసి తనకేమీ తెలియనట్లు నటిస్తున్నారన్నారు.























2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025


పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము


పెన్షన్ అందజేస్తునన ఎంపీడీవో


వలివర్తిపాడులో ..

పండుగలా పెన్షన్ల పంపిణీ


చాట్లవానిపురంలో పింఛన్ అందజేస్తున్న వర్ల

గుడివాడ, డిసెంబరు31(ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ ఒకరోజు ముందుగానే పండుగలా జరిగింది. గుడివాడలోని 11వ వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పలువురు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా వెనిగండ్ల పెన్షన్‌లను అందజేశారు. మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ వి.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు దింట్యాల రాంబాబు, సయ్యద్ జబీన్, షేక్ మౌలాలి, సర్కార్, పట్టపు చిన్నా, కరీముల్లా, షేక్ ఇబ్రహీం, జాని షరీఫ్, సయ్యద్ గఫార్, సచివాలయ, పురపాలక సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** మంగళవారం తెల్లవారు జామునుండే మండలంలో పెన్షన్ల పంపిణీ నిర్వహించారు. మండలంలో 17 సచివాలయా ల పరిధిలో 7031 మంది లబ్దిదారులకు 6620 మందికి 94.15 శాతం పంపిణీ పూర్తిచేశామని ఎంపీడీవో విజయసారథి తెలిపారు. **గుడివాడ రూరల్ :** మండలంలో అర్హత ఉన్న వారందరికీ పింఛన్లను ఉదయం ఐదు గంటల నుంచే అందజేయడం ప్రారంభించినట్లు ఎంపీడీవో డివై.విష్ణుప్రసాద్ తెలిపారు. వలివర్తిపాడులో ఆయన పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాల వారీగా అందరూ పింఛన్లను ప్రారంభించి మధ్యాహ్నంకు 95 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈవోపీఆర్డీ శ్రీనివాస్, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **పామర్రు :** ప్రభుత్వం పేదలకు అందించే ఎన్టీఆర్ భరోస ఫించన్ అందుకునే భర్త చనిపోయిన మరుసటి నెల నుంచే అతని భార్యకు ఆ పింఛన్ బదలాయించి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వనిదేనని ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా అన్నారు. చాట్లవానిపురంలో గతనెలలో మృతి చెందిన కల పాలబసవయ్య భార్య మరియమ్మకు వితంతు పింఛన్ ఆయన అందజేశారు. గొట్టిపాటి లక్ష్మీదాస్, ల వల్లూరిపల్లి గణేష్, జక్క శ్రీనివాసరావు, కేదరాశిపల్లి శ్రీనివాసరావు, చాట్లరమేష్, వీరంకి వేంకటేశ్వరరావు, మంతెన రామాంజనేయులు, వీరాంజనేయులు పాల్గొన్నారు.





బొమ్ములూరులో పొలం పిలుస్తోంది

గుడివాడ రూరల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రైతులు మినుము పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి అన్నారు. బొమ్ములూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మినుము పైరును రైతులతో కలసి పరిశీలించారు. వాతావరణ మార్పుల వల్ల మినప పంటపై తెగుళ్ల రాకుండా నివారించుకోవాలని కోరారు. రైతులు ఎక్కువ మోతాదులో రసాయనిక ఎరువులను పిచికారి చేయవద్దని చెప్పారు. ఏవో బోలెం అనంతలక్ష్మి, బొమ్ములూరు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	114, 122, 133
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.545



మెరుగైన వైద్యసేవలందించండి

గుడివాడ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంలో అధికారులు చేస్తున్న కృషిలో తాను భాగస్వామ్యుడిని అవుతానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ప్రజావేదికలో ఎమ్మెల్యే వెనిగండ్లను డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ శర్మిష్ట మర్యాదపూర్వకంగా కలిసారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో మరిన్ని వైద్యసేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు చర్చించారు.

యువ కెరటాలు విజయవంతం చేయండి

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : యువతలోని సృజనాత్మకశక్తులను వెలికి తీసేందుకు జనవరి 3,4 తేదీల్లో హిందూ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న యువ కెరటాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బందరు డివిజన్ స్థాయిలోని ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్స్‌తో యువకెరటాలు కార్యక్రమంపై మంత్రి సమీక్షించారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకు స్ఫూర్తిని నింపి దశాదిశా నిర్దేశించేందుకు యువకెరటాలు కార్యక్రమం చేపట్టామన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మెప్మా పిడి సాయి బాబు, బందరు డీఎస్పీ అబ్దుల్ సుబాన్, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీఈవో పివిజె రామారావు, ఇంటర్ జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ పి.బి. సాల్మన్‌రాజు, అధికారులు పాల్గొన్నారు.



















2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025


కుదరవల్లిలో పూర్తయిన సీసీ రోడ్లు

గ్రామాభివృద్ధే లక్ష్యం

కుదరవల్లి మాజీ సర్పంచ్ వేణు

నందివాడ, డిసెంబరు 31 (ఆంధ్ర జ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గ్రామాభివృద్ధే నా లక్ష్యం అంటూ కుదరవల్లి మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకు డు మసిముక్కు వేణు అన్నారు. ఈ సంద ర్భంగా మంగళవారం కుదరవల్లిలో విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్‌గా నేను నా భార్య మసిముక్కు దుర్గా సర్పంచ్‌గా చేశాము. అప్పటి నుంచి గ్రామానికి కావాల్సిన మంచి నీటి చెరువుకు పైపులైన్ స్కూల్ బిల్డింగ్ కట్టించటం, మూడు కోట్ల 50 లక్షలతో గ్రామంలోని సీసీ రోడ్లు రావి వెంకటేశ్వ రరావు ఆధ్వర్యంలో వేయించారు. తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన ప్రతీ పని గ్రామం లో నిర్వహించటం జరిగిందన్నారు. అదే విధంగా 2003లో ఇల్లు కాలిపోతే 26 ఇళ్ల ఎన్ఆర్ఐల సహాయంతో ఇల్లు నిర్మించా మన్నారు. 2013లో 211 మరుగుదొడ్లు నిర్మిం చటం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సచివాలయ బిల్డింగ్‌కు 22 సెంట్ల భూమి డాక్టర్ తుమ్మల నాగేశ్వరరావు ద్వారా స్థలం ఇప్పించటం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగానే మా గ్రామాభివృద్ధికి కృషి చేయటం జరిగిందన్నారు.


నిరసన తెలుపుతున్న పమిడిముక్కల మండల సిబ్బంది

ఉద్యోగులపై దాడులు బాధాకరం

పమిడిముక్కల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : పెనమలూరు మండల ఈఓపీఆర్డీ బొమ్మసాని శ్రీనివాసరావుపై జరిగిన దాడిని ఖండి స్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన తెలిపారు. దాడిచేసిన వారిపై తగు చర్యలు తీసుకుని ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కె. వెంకటేశ్వరరావు అన్నారు. ఉద్యోగులు, సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

చెన్నువారి పాలెంలో 9 అర్జీలు

పమిడిముక్క, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : చెన్ను వారి పాలెంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూసంబంధిత, ఇతర సమస్యలపై ప్రజల నుంచి 9 అర్జీలు తహసీల్దార్ కె.నవీన్‌కుమార్ స్వీకరించారు . సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవా లని తహసీల్దార్ అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ కె.ఏసుపాదం, ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాల నిర్వహణపై అవగాహనుండాలి

గుడ్లవల్లేరు, డిసెంబరు, 31 (ఆంధ్రజ్యోతి): పాఠశాల పేరెంట్ కమిటీ ఛైర్మన్లు పాఠశాలలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాల ఎంఈఓ జగన్మోహనరావు అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్లకు, ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణా తరగతులు అంగలూరు బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ టూ గోపాలరావు, ఆర్పిలు ఇస్మాయిల్, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు దూరంగా ఉండాలి

గుడ్లవల్లేరు, డిసెంబరు, 31 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరు పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల బాలబాలికలకు బాలికలపై జరుగుతున్న నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాల పై డోకిపర్రు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో అవగాహనా సదస్సు నిర్వహించారు.సైబర్ నేరాలు, రోడ్డు బధ్రతల పై గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల పై గుడ్లవల్లేరు ఎస్.ఐ సత్యనారాయణ వివరించారు. ఏదైనా అనుమానాస్పదకరమైన వాతావరణం కనిపిస్తే 112, 1930 నెంబర్లకు కాల్ చేస్తే పోలీసు లు ఆ సమాచారం ప్రకారం అందుబాటులోకి వస్తారని ఆపదల నుంచి రక్షిస్తారని ఆయన చెప్పారు.

త్రివేణి విద్యార్థుల ప్రతిభ

గుడివాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ప్రైవేట్ స్కూల్స్ డెమోక్రటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో స్థానిక త్రివేణి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ప్రతిభ కనబరచి పలు అంశాల్లో విజేతలుగా నిలిచారని పాఠశాల డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ అన్నారు. మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో విజేతలుగా నిలిచిన విద్యా ర్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. 200 మీటర్ల పరుగుపందెంలో ఎం.కెశ్వనాధ్ ప్రధమ, కె.వరలక్ష్మీ ద్వితీయ, ఏ.కౌశిక్ తృతీయ, లాంగ్‌జంప్‌లో జి.జోషిత్ ద్వితీయ, షార్ట్‌పుట్‌లో వి.పవన్ ప్రధమ, ఖో-ఖోలో పాఠశాల జట్టు ప్రధమ స్థానిక, కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. అన్ని విభాగాల్లో కలిసి 32పతకాలు గెలుచుకున్నట్లు డైరెక్టర్ శివశంకర్ తెలిపారు. విజేతలను పాఠశాల ఉపాధ్యాయులు, అభినందించారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల

విజేత మాంటిస్సోరి జట్టు

గుడివాడ, డిసెంబరు31 (ఆంధ్రజ్యోతి) : చిత్తూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో స్థానిక మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం జట్టు విజేతలుగా నిలిచి బంగారు పతకాన్ని సాధించారని పాఠశాల అధ్యక్షులు వి.లక్ష్మీ, కరస్పాండెంట్ పి.వి.వి రమాదుర్గలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో విజేతలకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.


విజేతలతో ఉపాధ్యాయులు

బార్ అండ్ రెస్టారెంట్‌ల తనిఖీ

గుడివాడ, డిసెంబరు31(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్‌లు ఇష్టానుసారంగా సమయపాలన పాటించకుండా అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎక్సైజ్ సి.ఐ వెంకటరమణ తన సిబ్బందితో మంగళవారం పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్‌లలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా 24గంటల యద్దేశ్చగా మద్యం విక్రయాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సర ముసుగులో నిర్దేశిత సమయం దాటాక కూడా మద్యం విక్రయాలు చేసే బార్లు, వైన్ షాపులపై చర్యలు తీసుకుంటామని సి.ఐ వెంకటరమణ హెచ్చరించారు.

2న గుడివాడలో జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

గుడివాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 2వ తేదీన గుడివాడ మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కృష్ణాజిల్లా స్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఐ.పద్మారాణి తెలిపారు. మంగళవారం స్థానిక కాకర్ల వీధిలోని డివైఇవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో 75రకాల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో పామర్రు ఎంఇవో జి.పద్మావాణి, డిసిబి కార్యదర్శి షేక్ జాన్‌సాహెబ్, పార్కు స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.పవన్ తదితరులు పాల్గొన్నారు.

తీయ తేనియ స్నేహం గ్రంథావిష్కరణ

గుడివాడ, డిసెంబరు31(ఆంధ్రజ్యోతి) : పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి, కవి, పుట్టి నాగలక్ష్మీ రచించిన కవిత్వ సంపుటి తీయ తేనియ స్నేహం గ్రంథావిష్కరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సాహితీ వేత్త డి.ఆనందమోహనబోస్ గ్రంధాన్ని ఆవిష్కరించారు.



వర్గీకరణలో న్యాయం చేయండి

జంగం కుల సంక్షేమ సేవా సంఘం గౌరవాధ్యక్షులు దుర్గారావు

కంకిపాడు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణలో బుడగ జంగం కులస్థులకు న్యాయం చేయాలని జంగం కుల సంక్షేమ సేవా సంఘం గౌరవాధ్యక్షులు కొండపల్లి దుర్గారావు అన్నారు. బుడగ జంగం కులాన్ని వర్గీకరణలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ కంకిపాడు బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచారకర్త పత్తి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

చలో అస్సాం!

(7వ పేజీ తరువాయి)

కేసులో కొడాలి నాని కూడా అరెస్ట్ అయ్యే అవకాశముందని సమాచారం. గతంలో అరెస్టయిన 13 మంది నిందితులను గుడివాడ వన్‌టౌన్ పోలీసులు కస్టడీకి తీసుకుని రెండు రోజులపాటు విచారించారు. ఆ సమయంలో వారు కొడాలి నాని ఆదేశాల మేరకే తాము దాడులకు పాల్పడ్డామని వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాళీ నుంచి కూడా వీలైనంత సమాచారాన్ని సేకరించి నానిపైన కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

ఐదేళ్లు చెలరేగిపోయిన గడ్డం గ్యాంగ్

గుడివాడలో గడ్డం గ్యాంగ్ ముసుగులో కొడాలి నాని అనుచరులు చేసిన ఆగడాలు అన్నీ ఇన్నీ కావు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రాక ముందే ఇక్కడ నాని అనుచరులు టీడీపీ శ్రేణులపై దాడులకు తెగబడటం మొదలుపెట్టారు. 2019 మే 24వ తేదీన ఎన్నికల కౌంటింగ్ రోజున బందరులోని కౌంటింగ్ సెంటర్ నుంచి తిరిగి వస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కారుపై కొడాలి నాని అనుచరులు దాడి చేశారు. ఆ తర్వాత యలవర్తి శ్రీనివాసరావుకు చెందిన హోటల్‌పై దాడి చేసి నాని అనుచరులు విధ్వంసం సృష్టించారు.

- 2022లో శాంతియుతంగా సాగుతున్న అమరావతి పాదయాత్రలోకి చొరబడిన కాళీ, అతని అనుచరులు పాదయాత్రలో ఉన్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు అక్కడే ఉన్నా కనీసం వారిని నిలువరించే ప్రయత్నం చేయలేదు.
- కొడాలి నాని ఆధ్వర్యంలో 2022 సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కేసినో వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ నియమించిన నిజనిర్ధారణ కమిటీపై ఏకంగా కొడాలి నాని ముఖ్య అనుచరులు దుక్కిపాటి శశిభూషణ్, మెరుగుమాల కాళీ స్వయంగా దాడికి పాల్పడ్డారు.
- 2022 డిసెంబరు 25న రావి వెంకటేశ్వరరావు హత్యకు కాళీ తన అనుచరులు ప్రయత్నించారు. పెట్రోలు సంచులతోపాటు రాడ్లు, కర్రలతో దాడికి తెగబడ్డారు. అడ్డువచ్చిన పోలీసులపైన, ఈ తంతును చిత్రీకరిస్తున్న పాత్రికేయులపైన కూడా దాడి చేశారు. వీరిని నిలువరించాల్సిన పోలీసులు తిరిగి టీడీపీ శ్రేణులపై లాఠీలు ఝుళిపించారు. అప్పట్లో వన్‌టౌన్ సీఐగా ఉన్న గోవిందరాజులు లాఠీ చార్జికి పాల్పడటం వివాదాస్పదమైంది.
- 2024 జనవరి 18న స్థానిక బైపాస్ రోడ్డులోని టీడీపీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ స్టేడియానికి బయలుదేరిన నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. టీడీపీ వాహన శ్రేణికి అడ్డుగా పోలీసులు పెట్టిన బారికేడ్లను టీడీపీ శ్రేణులు తోసివేశారు. దీంతో అసహనానికి గురైన అప్పటి వన్‌టౌన్ సీఐ ఇంద్ర శ్రీనివాసరావు టీడీపీ కార్యకర్తలపై లాఠీలతో విరుచుకుపడ్డారు.
- ఒంగోలుకు చెందిన సొంత పార్టీ నాయకుడు సుబ్బారావు గుప్తా అప్పటి సీఎం జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడారన్న కారణంగా అతనిపై గడ్డం గ్యాంగ్ దాడికి తెగబడింది.

ప్రభుత్వాధికారులనూ వదల్లేదు...

- ఎమ్మెల్యే కొడాలి నాని క్యాంపు కార్యాలయంలో అప్పటి తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావుపై కాళీ అతని అనుచరులు దాడి చేశారు. తన సమక్షంలోనే దాడి జరిగినా ఎమ్మెల్యే నాని కనీసం స్పందించలేదు.
- మట్టి అక్రమ తోలకాలను అడ్డుకున్నాడనే నెపంతో అప్పటి ఆర్ఐ అరవింద్‌పై కాళీ అతని అనుచరులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు మాత్రం ఆర్ఐపైనే తిరిగి కేసు నమోదు చేయడం విశేషం. ఈ దాడులన్నింటిలోనూ ప్రధాన పాత్రధారి కాళీ, అతని అనుచరులే.

గన్నవరంలో కాళీపై హత్యాయత్నం కేసు

కృష్ణా జిల్లాలోనే ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థలుగా పేరొందిన వేమూరి కోదండ రామయ్య, వేములపల్లి నాగభూషణం(వీకేఆర్ - వీఎన్‌బీ) ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్‌ను తన పరం చేసుకునేందుకు వైసీపీ హయాంలో అప్పటి మంత్రి కొడాలి నాని, ఆయన అనుచరగణం ఏకంగా ఆ సంస్థల ప్రెసిడెంట్‌నే హత్య చేసేందుకు పథకం వేశారు. సుమారు రూ.300 కోట్ల విలువైన ఆస్తులను తమ ఖాతాలో వేసుకునేందుకు మంత్రి పావులు కదిపారు. తమకు అడ్డుగా ఉన్న ఈ విద్యాసంస్థల ప్రెసిడెంట్ మోపర్తి కాశీ వెంకటేశ్వరరావుపై మంత్రి అనుచరులు గన్నవరం వద్ద దాడికి దిగి హత్య చేసేందుకు ప్రయత్నించారు. హైదరాబాద్‌లో ఉండే కాశీ వెంకటేశ్వరరావు 2022 మార్చి 9న గుడివాడ వచ్చారు. అదే రోజు రాత్రి ఆయన హైదరాబాద్ తిరుగు ప్రయాణమయ్యారు. గన్నవరం సమీపంలో ఐదుగురు వ్యక్తులు బైక్‌పై వచ్చి కాశీ వెంకటేశ్వరరావుపై దాడి చేసి, ఆయన్ను చంపేందుకు ప్రయత్నించారు. ఈ దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై కాశీ వెంకటేశ్వరరావు గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దాడిలో కాళీ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. కాళీతోపాటు అతనికి వరుసకు సోదరుడయ్యే రాజేశ్, శ్రీనివాసు కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు.

కదులుతున్న డొంక

(7వ పేజీ తరువాయి)


నలుగురు రిమాండ్‌లో ఉన్నారు. ఏ-6గా ఉన్న పేర్ని నానిని వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

నాని కోసం పోలీసుల వేట

మాజీ మంత్రి పేర్ని నానికి చెందిన గోడౌన్‌ల మేనేజర్ మానసతేజ పోలీసుల విచారణలో వెల్లడించిన వివరాల ఆధారంగా పీడీఎస్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని పేరును ఏ-6గా సోమవారం అర్ధరాత్రి పోలీసులు నమోదు చేశారు. మంగళవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో పోలీస్ బృందాలు పేర్ని నాని ఇంటి వద్దకు వెళ్లాయి. అప్పటికే ఆయన ఇంటి వద్ద లేకపోవడపోవడంతో తెల్లవారే వరకు మచిలీపట్నంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు పేర్ని నాని కోసం గాలింపు చేపట్టారు. అయినా పేర్ని ఆచూకీని పోలీసులు కనిపెట్టలేకపోయారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి పెనమలూరులో పేర్ని నానిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే ప్రచారం జరిగింది. అక్కడి నుంచి ఉంగుటూరు, వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించినట్లు, మీడియా, సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేశాయి. అయితే పీడీఎస్ బియ్యం మాయం కేసులో ఏ-6గా పేర్ని నాని పేరును చేర్చడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారని, హైకోర్టు నిర్ణయాన్ని బట్టి తదుపరి చర్యలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలిపారు. పేర్ని నానిని అదుపులోకి తీసుకోలేదని, పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. పేర్ని నానిని పీడీఎస్ బియ్యం మాయం కేసులో వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు వెలువడ్డాయని, ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు చెబుతున్నారు.

రూ.24 లక్షల మేర నగదు లావాదేవీలు

గోడౌన్ మేనేజర్ మానసతేజను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించిన సమయంలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడైనట్లు తెలిసింది. మానసతేజ తన యజమాని పేర్ని నాని చెప్పినట్లుగానే నగదు తన ఖాతాలో జమ చేయించుకొని, ఇతరుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు పోలీసులు చెబుతున్నారు. మానసతేజ, మిల్లు యజమాని, లారీ డ్రైవర్ మధ్య నగదు లావాదేవీలు రూ.24 లక్షల వరకు జరిగినట్లు విచారణలో వెల్లడైందని పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు. ఇంకా విచారణ జరుగుతోందని, మరి కొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. మానసతేజ అప్రూవర్‌గా మారే అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది.







పేదలందరికీ సంక్షేమ ఫలాలు

ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, డిసెంబరు31(ఆంధ్రజ్యోతి): వాలంటీర్లు లేకుండా ఫించన్ల పంపిణీ సాధ్యం కాదని ఎన్నికల సమయంలో వైసీపీ చేసిన విషప్రచారాన్ని పటాపంచలు చేస్తూ నెలాఖరుకే పింఛన్లు పంపిణీ చేసి వారు ప్రచారం చేసిన అబద్ధాలను తిప్పికొట్టామని, పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పెనమలూరులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాలొని పింఛన్లను పంపిణీ చేసి మాట్లాడారు. నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా 31నే ఫించన్ల పంపిణీ చేపట్టినట్లు వారు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం రెండు నుండి మూడు రోజులు ఫించన్లపంపిణీ చేసేవారని పేర్కొన్నారు. ఎన్నికలలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఇచ్చిన హామీలన్నింటినీ దశల వారీగా నెరవేరుస్తున్నామని, వచ్చే ఉగాది పండుగకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం కోసం కొత్త బస్సుల కొనుగోలు, అవసరమయిన స్టాఫ్‌ను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, ఎంపీడీఓ ప్రణవి తదితరులు పాల్గొన్నారు.



పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్

గన్నవరం : నూతన సంవత్సర కానుకగా కూటమి ప్రభుత్వం ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీకి శ్రీకారం చుట్టిందని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని బుద్ధవరం, దావాజీగూడెం గ్రామాల్లో మంగళవారం పెన్షన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చారని ఇందులో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేశారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెంచిన పెన్షన్‌లు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ బడుగు బాలమ్మ, టీడీపీ నాయ కులు గొంది నరేంద్ర, బొప్పిడి ప్రవీణ్, గొంది శివకోటేశ్వరరావు, గూడవల్లి భవాని ప్రసాద్, ముద్దరబోయిన శ్రీనివాసరావు, ఆళ్ళ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీరపనేనిగూడెంలో టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు పెన్షన్ అందజేసి మాట్లాడారు. నాయకులు ఆరుమళ్ల కృష్ణారెడ్డి, కొండేటి వెంకటేశ్వరరావు, చిట్టూరి చిన్ని, మెట్లపల్లి కృష్ణ, బండి అంజిరెడ్డి, కాగితాల నరేష్, తాడంకి శ్రీను పాల్గొన్నారు.

ప్రసాదంపాడు : పేదలకు సంక్షేమ ఫలాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ధృఢనిశ్చయంతో పనిచేస్తుందని ప్రసాదంపాడు సర్పంచ్ సర్నాల గంగారత్నం అన్నారు. మంగళవారం పంచా యతీ కార్యాలయంలో ముగ్గురు వితంతువులకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్షన్ దారుడు మృతి చెందితే ఆ పెన్షన్‌ను అతని భార్యకు రావాలంటే చాల సమయం పట్టేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ వేగవంతం చేసిందన్నారు. భర్త మరణిస్తే అతని పెన్షన్ వెంటనే అతని భార్యకు బదిలీ చేసి నగదును అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో రాజేంద్రప్రసాద్, టీడీపీ యువ నాయకులు సర్నాల బాలాజీ పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : పేదలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందిస్తూ సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ధ్యేయమని సర్పంచ్ కసుకుర్తి రంగామణి అన్నారు. రంగన్నగూడెంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక పెన్షన్ల పంపిణీలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణతో కలిసి పాల్గొన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించి సామాజిక భద్రత నిచ్చేందుకు నూతన సంవత్సరం నేపథ్యంలో ప్రభుత్వం ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, కార్యదర్శి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు : భర్త చనిపోయిన నెల రోజుల్లోనే వితంతు పింఛన్ ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కే దక్కిందని ఉప్పలూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రాధాకృష్ణమూర్తి అన్నారు. పెద్ది రామారావు డిసెంబరు 17న మృతి చెందడంతో ఆయన సతీమణికి, జంపాన రాఘవయ్య డిసెంబరు 23న మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు మంగళవారం కొత్తగా మంజూరు అయిన పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీహెచ్‌సీ ఛైర్మన్ పడవల మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.





కేసరపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ కేవీ శివయ్య

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

గన్నవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో వివాదాలు లేని భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కేవీ శివయ్య అన్నారు. మండలంలోని కేసరపల్లి సచివాలయం వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివయ్య మాట్లాడుతూ, రెవెన్యూ రికార్డుల్లో తప్పు పడిన వాటిని సరిచేయడానికి, భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు వేదికగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగు చేసుకుంటున్న వారికి ఏ విధమైన న్యాయం చేయలేమన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తే పట్టాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. అసైన్డ్ భూములను విక్రయించటం కుదరదన్నారు. రైతుల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విక్రయించిన పట్టాలు మారవని వివరించారు. మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణారావు, సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, ఏఎంసీ మాజీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు, ఏలూరు కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షుడు జాస్తి విజయ భూషణ్‌కుమార్, మూల్పూరి మాధవన్, వీఆర్వో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

ప్రసాదంపాడు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : ప్రపంచీకరణ నైపథ్యంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికప్పుడు విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని ఈసీఈ విభాగాధిపతి గౌరి అన్నారు. ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వర్క్ షాపు మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐవోటీ ఇంటర్న్‌షిప్, డివైజ్ కోడింగ్ నేర్చుకోవడంతోనే మంచి వేతనాలతో ఉద్యోగాలు సాధిస్తున్నారన్నారు. రిసోర్స్ పర్సన్, శాస్త్రవేత్త మురుగన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్య ఎంతో అవసరమో నూతన టెక్నాలజీపై అవగాహన కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రిన్సిపాల్ ఎం. ఏకాంబరం నాయుడు మాట్లాడుతూ ఐవోటీ ఉపయోగించి ఫైనల్ ఇయర్ విద్యార్థులు ప్రాజెక్టులు చేయడంతో ఉన్నత ఉద్యోగాలకు కావాల్సిన జ్ఞానాన్ని నైపుణ్యాన్ని పెంపొందించుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోజెక్ట్ డైరెక్టర్ సూర్యాక్ష్ డాకరే, కళాశాల సెక్రటరీద శ్రీకృష్ణ, టీపీవో శివనాగేశ్వరరావు, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈసీఈ విభాగాధిపతి గౌరి తదితరులు

జంక్షన్ మార్కెట్ లో న్యూ ఇయర్ సందడి

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : న్యూ ఇయర్ ఆగమన వేడుకలు సందర్భంగా మంగళవారం జంక్షన్ సెంటర్‌లో సందడి కనిపించింది. రంగులు, మిఠాయిలు, పండ్లు, పూల దుకాణాలతో రద్దీగా మారింది. న్యూ ఇయర్ వేడుకను పురస్కరించుకొని వ్యాపారస్తులతో పాటు ఉపాధి కోసం నిరుద్యోగ యువత నాలుగు రోడ్లలో అధిక సంఖ్యలో స్వీట్సు, కేకులు, పండ్లు విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేశారు. శుభాకాంక్షలు తెలియజేసేందుకు తయారు చేసిన అన్నిరకాల బొకెలు, పూలదండలు విక్రయాలు పూల దుకాణాల్లో జోరుగా సాగాయి. స్వీట్సు దుకాణాలు రద్దీని సంతరించుకున్నాయి. న్యూ ఇయర్ ముగ్గులు వేసేందుకు మహిళలు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రకారకాల రంగుల దుకాణాల్లో కూడా విక్రయాలు గణనీయంగా సాగాయి. ఇక ధరలు కూడా బాగానే పలికాయి. సాధారణ స్వీట్లు కిలో రూ. 250లు, కోవా రకం 450లు పలికాయి. పండ్ల ధరలు ఆకాశాన్నిఅంటాయి.చిన్న సైజు ఆపిల్ ధర ఒక్కటి రూ.30 నుండి 50లు,దానిమ్మ పండ్ల ధరలు కూడా అదే స్థాయిలో పలకడంతో సామాన్య ప్రజానీకం ఆందోళన చెందారు.నూతన సంవత్సర వేడుక కావడంతో ధర ఎంతైన కొనక తప్పని పరిస్థితి ప్రజానీకానికి ఎదురైంది. క్రయ విక్రయాలతో అన్ని రకాల స్టాల్స్ వద్ద జనం రద్దీగా ఉండడంతో జంక్షన్ సెంటర్‌లో సందడి నెలకొంది.

నేరాలు బాగా తగ్గాయి

ఎస్పీ ఆర్.గంగాధరరావు

మచిలీపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : గత ఏడాదితో పోల్చిచూస్తే 2024లో జిల్లాలో నేరాల సంఖ్య తగ్గిందని ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు. 2024 సంవత్సర నేర గణాంకాల నివేదికను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. 2023లో మొ త్తం 9813 కేసులు నమోదుకాగా, 2024లో పోలీసు వారు చేపట్టిన ముందస్తుచర్యలు, కమ్యూనిటీ పోలీసింగ్, గ్రామాల్లో పర్యటించి సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించ డంతో 9719 కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా డేఅండ్ నైట్ బీట్ల సంఖ్య పెంచటమే కాక, నేరం జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రతిప్రాంతంలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయటం, సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని నేరాలగురించి ముందస్తు సమాచార సేకరణ, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేరాలను నియంత్రించటం జరిగిందన్నారు.

కేసుల వివరాలు ఇలా

జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు 2023లో 4764నమోదుకాగా, 2024లో 5264నమోదైనట్లు ఎస్పీ గంగాధర్ తెలిపారు. శారీరక నేరాలు 2023లో 1113 నమోదుకాగా, 2024లో 1073 కేసులు. ఆస్తిసంబంధిత నేరాలు 2024 సంవత్సరంలో 657 కేసులు న మోదు కాగా 2024లో 713 కేసులునమోదైనట్లు తెలిపారు. మహిళలపై 2023లో 1097 కేసులు నమోదుకాగా 2024లో 980 కేసులు నమోదయ్యాయన్నారు. పోలీసు అధికారులు కాలేజీలు, విద్యాసంస్థల్లో విస్తృతంగా పర్యటించి చట్టాలపై అవగాహన కల్పించడం, శక్తిటీం ఏర్పాటు చేయటం, డయల్ 100/112 హెల్ప్‌లైన్ నెంబర్లపై అవగాహన కల్పించటంతోపాటు ప్రతి విద్యాసంస్థలపై పూర్తి నిఘాను ఏర్పాటుచేశామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసులు 2023లలో 71 కేసులు కాగా 2024లో 73 కేసులు నమోదయ్యాయన్నారు. సైబర్‌నేరాలు 2023లో 73 కేసులు నమోదుకాగా 2024లలో 100 కేసులు నమోదైనట్లు తెలిపారు. లోన్ యాప్స్ పై ప్రత్యేక దృష్టిసారించి ప్రత్యేకబృందాలను ఏర్పాటుచేసి అనేకమంది జాతీయ, అంతర్జాతీయ నేరస్తులను చట్టం ముందు నిలబెట్టడం జరిగిందన్నారు. ఆలాగే ఆన్‌లైన్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. 2023లో 277 ఛీటింగ్ కేసులు నమోదు కాగా 2024లో 249 కేసులు నమోదయ్యాయనీ, మాదక ద్రవ్యాలకు సంబంధించి 2023లో 84 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.



పెనమలూరు

● పెనమలూరు ● గన్నవరం

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	114,122, 133
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.40

ఆరుగురిపై కేసు

ఉయ్యూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : కాటూరు చింతల తోటలో మంగళవారం చిత్తులాడ ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి రూ. 3050 నగదు స్వాధీన పరచుకుని కేసు నమోదు చేశారు.

















2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025

సంక్షేమ పాలనే ధ్యేయం



శక్తి కళ్యాణ మండపం వద్ద రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ప్రసాదంపాడు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంగళవారం ప్రసాదంపాడు లోని శక్తి కళ్యాణ మండపం వద్ద రూ.3.54 కోట్లతో నిర్మించనున్న రహదారికి తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రసాదంపాడు శక్తి కళ్యాణ మండపం రోడ్డుకు సీఆర్డీఏ నిధులతో 760 మీటర్ల రహదారిని నిర్మిస్తున్నా మన్నారు. గత పాలకుల వైఫల్యం వల్లే రోడ్లు అధ్వానంగా మారాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం రహదారుల మరమ్మతులకు శ్రీకారంచుట్టిందన్నారు.ఈ రహదారి పూర్తయితే గన్నవరం, విజయవాడ తూర్పు, పెనమలూరు నియోజకవర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొడ్డళ్ల చిన్న రామారావు, సర్నాల గంగారత్నం, సర్నాల బాలాజీ, గూడవల్లి నరసింహారావు, బొప్పన హరికృష్ణ, గుజ్జర్లపూడి అజిత, బాబూరావు, నెక్కంటి శ్రీదేవి, పరుచూరి నరేష్, దాసరి సాయి, కొమ్మ చిదంబరం, కొల్లా ఆనంద్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న జాస్తి తాతారావు

తిరుపతమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

గన్నవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): భక్తుల సహకారంతో తిరుపతమ్మ తల్లి సేవ సదన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ అన్నారు. పాత గన్నవరంలోని తిరుపతమ్మ సేవా సదన్ నిర్మాణానికి కానూరుకు చెందిన జాస్తి తాతారావు, రుక్సీలక్ష్మీ దంపతుల కుమారుడు రాజశేఖర్ జ్ఞాపకార్థం రూ.50,1 16 విరాళాన్ని మంగళవారం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు కాసన్నేని నాని, జాస్తి ఫణిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




ఆన్‌లైన్ కోర్సులపై అవగాహన కల్పిస్తున్న రిసోర్స్ పర్సన్ అశ్వినీకుమార్

సాంకేతిక నైపుణ్యాభివృద్ధి శిక్షణతో మెరుగైన ఉపాధి అవకాశాలు

ఉంగుటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాభివృద్ధి శిక్షణలు సద్వినియోగం చేసుకోవడం ద్వారా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఈడీ యునెట్, ఐబీఎం కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కళాశాలలో బీటెక్ సీఎస్ఈ అండ్ ఏఐ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలపై వారం రోజులపాటు నిర్వహించే వర్క్‌షాప్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్‌పర్సన్‌గా విచ్చేసిన అశ్వినీకుమార్ మాట్లాడుతూ ఐబీఎం స్కిల్స్ బిల్డ్ అనే వెబ్‌సైట్‌తో ఆన్‌లైన్ కోర్సులపై ఇచ్చే శిక్షణా కార్యక్రమాలు బీటెక్ సీఎస్ఈ అండ్ ఏఐ విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈవర్క్‌షాప్‌లో బీటెక్ రెండవ సం.విద్యార్థులకు ఫ్రంటెండ్ డెవలప్‌మెంట్ కోర్సులపై, మూడవ సం.విద్యార్థులకు ఏఐ అండ్ ఎంఎల్ కోర్సుల్లో వారంరోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్, సీఎస్ఈ విభాగాధిపతి ఎస్ఎం రాయ్‌చౌదరి, ఏఐ విభాగాధిపతి కేపీఎస్వీ సత్యశ్రీ, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ బి.ఫణి రంగరాజు, బీటెక్ సీఎస్ఈ అండ్ ఏఐ సెకండ్, థర్డ్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.

























2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు... 2025

జాతీయస్థాయి తైక్వాండోలో జస్వంత్‌కు బంగారు పతకం

ఉయ్యూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : న్యూఢిల్లీ రాజ్‌ఘాట్‌లోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఇటీవల జరిగిన 27వ ఆల్ ఇండియా తైక్వాండో అసోసియేషన్ ఐటీఎఫ్ తైక్వాండో చాంపియన్‌షిప్ అండర్-18 బాలుర 50 కేజీల విభాగంలో ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల 9వ తరగతి విద్యార్థి వల్లభాపురపు జస్వంత్ పాల్గొని బంగారు పతకం సాధించాడు. కోచ్ డి.శ్రీనివాస్‌లను మంగళవారం పాఠశాలలో అభినందించారు.













ఉద్యోగులపై దాడులు బాధాకరం

పెనమలూరు, డిసెంబరు31 (ఆంధ్రజ్యోతి): రాత్రనక, పగలనక ప్రజలకు సేవ చేసే ప్రభుత్వ ఉద్యోగులపై బదరీనారాయణ లాంటి వ్యక్తుల దాడుల నుంచి తమకు రక్షణ కావాలని పెనమలూరు ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు మంగళవారం నిరసన వ్యక్తం చేసి ఆందోళన చేపట్టారు. ఎంపీడీవో ప్రణవి, ఈవోఆర్డీ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ, అరాచక శక్తుల నుంచి రోజంతా పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులకు రక్షణ కావాలని, తమ రక్షణ కోసం ఉద్యోగులమంతా ఐక్యంగా పోరాడతామని నినాదాలు చేశారు.


పెనమలూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఉయ్యూరులో ఉద్యోగుల నిరసన

ఉయ్యూరు : పెనమలూరు మండల ఈవోపీఆర్డీ బొమ్మసాని శ్రీనివాసరావుపై జరిగిన దాడిని ఖండిస్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి ఉద్యోగులు నిరసన తెలిపారు. దాడిచేసిన వారిపై తగు చర్యలు తీసుకుని ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శేషగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. శివశంకర్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈవోఆర్డీపై దాడి సరికాదు

గన్నవరం : పెనమలూరు ఈవోఆర్డీపై దాడి సరికాదని పంచాయితీ కార్యదర్శులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం పెనమలూరు ఈవోఆర్డీ శ్రీనివాసరావుపై దాడి చేయటాన్ని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఎంపీడీవో టి.స్వర్ణలత, పంచాయితీ కార్యదర్శులు ప్రసాద్, చెన్న కేశవులు, సరోజిని, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి

కంకిపాడు : ప్రభుత్వ అధికారులపై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కంకిపాడు మండల పరిషత్ సూపరింటెండెంట్ బసవయ్య అన్నారు. పెనమలూరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలోని ఈవోఆర్డీపై స్థానికుడు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ అధికారులంటే చులకన భావన ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ కిరణ్మయి, గ్రామ పార్టీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఉయ్యూరు ఏంపీడీవో కార్యాలయంవద్ద నిరసన.. కంకిపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద .. గన్నవరంలో నల్ల బ్యాడ్జీలతో పంచాయతీ కార్యదర్శుల నిరసన


బాపులపాడు జడ్పీ హైస్కూల్‌లో స్కూల్ యాజమాన్య కమిటీలకు శిక్షణ ఇస్తున్న ఎంఈవో సురేష్

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో మౌళిక వసతుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై స్కూల్ మేనేజిమెంట్ కమిటీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈవో బి. సురేష్ అన్నారు. మంగళవారం బాపులపాడు జడ్పీ హైస్కూల్‌లో మండలంలోని వివిధ పాఠశాలల స్కూల్ యాజమాన్య కమిటీలకు వివిధ అంశాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవోలు రాంబాలసింగ్, బి. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో రిసోర్సు పర్సన్స్ అవగాహన కల్పించారు. దీనికి ముందు ఎంఈవోలు రాంబాలసింగ్, సురేష్‌కుమార్ ప్రసంగిస్తు విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పన బాధ్యత కమిటీలదేనని చెప్పారు. ప్రభుత్వ సహకారంతో వాటిని మెరుగు పరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నపుడే పాఠశాల అభివృద్ధి చెందుతుందని వివరించారు. మౌళిక వసతులతో పాటు ఉపాధ్యాయుల పనితీరుపై కూడా దృష్టి పెట్టినపుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టీవీ. నాగేశ్వరరావు, రేమల్లి ఉపాధ్యాయుడు డి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఈవో శ్రీనివాస్

ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జనవరి 10న ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో వై.శ్రీనివాస్ తెలిపారు.ముక్కోటి ఏకాదశి నిర్వహణపై మంగళవారం ఆలయంలో ఆలయ ట్రస్టీలు, అర్చకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈవో తెలియజేశారు, ఏకాదశి రోజున భక్తులకు క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రసాదాలు అందిస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో ఆలయ ప్రహరీ గోడను రంగులతో ముస్తాబు చేయడానికి తీర్మానించినట్లు వివరించారు.భక్తులు ఆలయాన్ని సందర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. సమావేశంలో ట్రస్టీ తవ్వా పూర్ణచంద్రరావు, ఆలయ ప్రధాన అర్చకులు చక్రావదానుల సీతారామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా సత్రంపాడు గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఆలయ ఈవో కె.శ్రీనివాస్ పర్యవేక్షణలో అర్చకులు మారపల్లి సీతారామానుజాచార్యులు, శ్రీనివాసాచార్యులు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఉపకార వేతనాల పంపిణీ

పెనమలూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి 106మంది విద్యార్థులకు నార్త్‌సౌత్ ఫౌండేషన్ 26.5లక్షల విలువైన ఉపకారవేతనాలను మంగళవారం పంపిణీ చేసింది. స్థానిక వీఆర్ సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒక్కో విద్యార్థికి పాతికవేల విలువైన ఉపకారవేతనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ వీసీ డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజానికి మేలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సూరపనేని వెంకటరత్నం, డాక్టర్ బేబీరాణి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉండాలి

గన్నవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా అండగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 154 మందికి రూ.27,14,840 విలువ చేసే ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నేతలు సహకరించాలన్నారు. తాను ఒక్కడినే కష్టపడితే సరిపోదని అందరూ సమిష్టిగా కష్టపడితేనే అభివృద్ధి సాధ్యమన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజల కోసం సూపర్ సిక్స్ ప్రకటిస్తే తాను నియోజకవర్గానికి మరో సూపర్ సిక్స్ ప్రకటించానని గుర్తు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధితో పాటు బ్రహ్మయ్యలింగ్ చెరువు రిజర్వాయర్ ఏలూరు కెనాల్‌పై పలు గ్రామాల వంతెనలు, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, 15వేల మందికి ఇళ్ల పట్టాలు, మరో 15వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చానని ఆ దిశగానే ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని చెప్పారు. జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందన్నారు. ట్రిపుల్ ఐటీ, గచ్చిబౌలిని తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గన్నవరంలో అక్రమ మైనింగ్ ఉండదని చెప్పారు. అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



వికలాంగులకు పరికరాలు అందజేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

లక్ష్యసాధనకు ధృడ సంకల్పం అవసరం



ఉయ్యూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, ధృడసంకల్పంతో సాధించాలని తాతినేని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాతినేని విజయ్‌బాబు అన్నారు. శ్రీశ్రీనివాస విద్యాసంస్థలో తాతినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం విద్యార్థులకు కెరీ ర్ మార్గదర్శక కార్యక్రమం నిర్వహించారు. స్టార్టప్‌లు, సాంకేతి కరంగాలు, పర్యావరణ శాస్త్రం అంశాలను తాతినేని సాయి ప్రత్యూష వివరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ పరుచూరి నీలిమ, కరస్పాండెంట్ పరుచూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.









